# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - గురువారం 17 ఏప్రిల్ 2025 | సంపుటి: 9 | సంచిక: 110 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## 18న భారత్‌కు యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్



ఆయన సతీమణి ఉష తెలుగింటి ఆడపడుచే.. 2

## సహాయక చర్యలపై సాంకేతిక కమిటీ



ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై ప్రభుత్వ చర్య 2



# మన రైలుకు 172 ఏండ్లు

**1853 ఏప్రిల్ 16న ముంబయిలోని బోరిబందర్ స్టేషన్ నుంచి థాణే వరకు ప్రయాణించిన తొలి రైలు**

**14 కోచ్‌లు.. మూడు ఇంజన్‌లు..**

**400 ప్రయాణీకులతో ప్రథమ పయనం**

ముంబై, ఏప్రిల్ 16: ప్రపంచంలోనే అతి పెద్దది భారతీయ రైల్వే. దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తోన్న మన రైల్వే ఏప్రిల్ 16వ తేదీన 172వ వార్షికోత్సవం జరుపుకుని 173వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. 1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి థాణెకు మొదలైన ఈ రైలు దేశంలో తొలిసారి ప్యాసింజర్ రైలుగా చరిత్రలో నిలిచిపోయింది. ఈ సందర్భంగా వీటి ప్రారంభం గురించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కొన్ని కీలక విషయాలను ప్రజలతో పంచుకున్నారు. 1853 ఏప్రిల్ 16న మూడు ఇంజిన్లతో కూడిన తొలి రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి థాణే వరకు ప్రయాణించింది. ఆ రోజు భారతీయ చరిత్రాత్మకమైంది. ఆ రోజు అక్కడ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మధ్యాహ్నం 3.35గంటలకు 14 కోచ్‌లతో కూడిన రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి థాణెకు ప్రయాణించింది. 21 తుపాకీలతో సెల్యూట్ చేశారు. ఆహ్వానం ఉన్న 400 మంది అందులో ప్రయాణించారు. సింధ్, సుల్తాన్, సాహెబ్ పేర్లు కలిగిన మూడు ఇంజిన్లతో రైలు ప్రారంభమైంది. 34 కి.మీ దూరాన్ని 1 గంట 15నిమిషాల్లో చేరుకుంది. అప్పటి నుంచి భారతీయ రైల్వే సేవలు అందిస్తూనే ఉంది'' అని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తొలి రైలు వెళ్తున్న చిత్రంతోపాటు ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫొటోలను ఈ సందర్భంగా ఆయన పోస్టు చేశారు.




తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీకి ఎంఎన్‌సీల స్పందన



# 29 వేల కోట్ల పెట్టుబడి

## టీజీ రెడ్కోతో ఎంవోయూ

డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో ఒప్పందం 2

2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం

## మానవీయ కోణంలో చూడాలె

**రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారులకు రుణాలపై బ్యాంకర్లకు సూచన**

**యువకుల జీవితాలు మారతాయ్.. మీకు మంచి పేరొస్తుంది**

**జిల్లా స్థాయిలో బ్యాంకర్లతో కలెక్టర్లు సమావేశం నిర్వహించాలె**

**బ్యాంకు అధికారులతో ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




హైదరాబాద్,మనం బ్యూరో: రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల జీవితాలు మారతాయ్.. వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఈ పథకం ఒక ...మిగతా 2లో

## వక్ఫ్ చట్ట రూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదు?

**ఈ రాజ్యాంగ నిబంధన అందరికీ వర్తించే లౌకికమైన స్వభావమున్నదే**

**ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌ల విచారణ ప్రారంభించిన సుప్రీం కోర్టు**



హైదరాబాద్, మనం ప్రతినిధి: వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకిక స్వభావాన్ని కలిగి ఉందని తెలిపింది. వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ...మిగతా 2లో

## అనుమతి లేకుండా చెట్లు కొట్టేస్తరా?

సీఎస్ సహా అధికారులంతా జైలుకు పోవాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించిన సుప్రీం ధర్మాసనం 2

# తెలంగాణ పోలీసులు భేష్

## మూడో ర్యాంకులో మన రక్షక భట వ్యవస్థ




హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణ రాష్ట్రం మరో విషయంలో జాతీయ రికార్డు సాధించింది. పోలీసు శాఖ పనితీరులో మొదటిస్థానంలో నిలిచింది. ఈ మేరకు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' పేరుతో టాటా ట్రస్ట్ మంగళవారం ఒక నివేదికను విడుదల చేసింది. కోటి ఆపై ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు తొలి స్థానం సంపాదించిన మన పోలీసు వ్యవస్థ.. పోలీసులు, న్యాయస్థానాలు, జైళ్లు, న్యాయసహాయం(లీగల్ ఎయిడ్) వంటి విభాగాల పనితీరులో చూస్తే ఓవరాల్‌గా మూడో స్థానం సంపాదించింది. అధ్యయనం చేసిన టాటా ట్రస్ట్ 2019 నుంచి రాష్ట్రాలకు ర్యాంకింగులు ఇస్తోంది. సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్, కామన్ వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనీషియేటివ్ తదితర సంస్థల సహకారంతో ఈ నివేదిక తయారైంది. 2019లో 11వ స్థానంలో ఉన్న మన పోలీసులు 2025 నాటికి మూడో స్థానానికి ఎగబాకడం విశేషం.

# అది కక్ష సాధింపే




## గాంధీ కుటుంబంపై ఈడీ కేసుల విషయంలో మహేశ్ గౌడ్

- సోనియా, రాహుల్‌పై ఛార్జిషీట్ నమోదుకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళనలు
- నగరంలో నల్లజెండాలతో భారీ ర్యాలీ
- మా పేపర్‌కు మా పార్టీ పైసలిస్తే మనీ ల్యాండరింగ్ ఎట్లైతదని పీసీసీ చీఫ్ ప్రశ్న

హైదరాబాద్, మనం బ్యూరో: గాంధీ కుటుంబాన్ని అక్రమ కేసులతో లొంగదీసుకోవాలని ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ చార్జిషీట్లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఆదర్శ్‌నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బీఎస్ఎన్ఎల్ భవన్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు నల్ల జెండాలతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మా పేపర్‌కు మా పార్టీ డబ్బులు ఇస్తే మనీ ల్యాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ కుటుంబాన్ని అక్రమ కేసులతో వేధించడాన్ని దేశ ప్రజలు హర్షించరని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ కుల సర్వేకు పూనుకుంటే మోడీకి భయమెందుకు? అక్రమ కేసులతో దేశ ప్రజల గొంతుకను నొక్కేసే ప్రయత్నం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదనీ, దేశంలోని ప్రతిపక్షాల మీద 95 అక్రమ కేసులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ బనాయించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను మోడీ రాజకీయ స్వార్థానికి వాడుకుంటున్నారనీ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మోడీ అక్రమ కేసులకు భయపడరని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ స్పష్టం చేశారు.

# గద్దర్ అవార్డుల జ్యూరీ ఛైర్మన్ గా జయసుధ

## అవార్డులకు అన్ని విభాగాల్లో కలిపి 1248 నామినేషన్లు



హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేం దుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్మన్ గా నటి జయసుధ ఎంపికయ్యారు. ఈ జ్యూరీలో ఆమెతో పాటు 15 మంది సభ్యులుంటారు. జయసుధ, ఎఫ్ డీసీ ఎండీ హరీశ్ లతో సమావేశమైన ఎఫ్ డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు దిల్ రాజు వెల్లడించారు.



9

## ఈడీని రద్దు చేయాలె

ఐడీ వంటివి ఉండగా ఈడీ ఎందుకు?

సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

# గాంధీ కుటుంబానికి చెందినందునే నన్ను టార్గెట్ చేస్తున్నరు



**బీజేపీలో ఉండి ఉంటే మరోలా ఉండేది**

**కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా**

**అందుకే, ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నా**

ఢిల్లీ, ఏప్రిల్ 16 : తాను గాంధీ కుటుంబానికి సంబంధించిన వ్యక్తి కావడం వల్లే ప్రభుత్వం తనను లక్ష్యంగా చేసుకుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఆరోపించారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ఈడీ విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన స్పందించారు. వాద్రా వరుసగా రెండోరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. ''నిత్యం ప్రజల కోసం పోరాడే గాంధీ కుటుంబంలో నేను భాగం. దాంతో సహజంగానే నన్ను, మా కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుంది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై వారు ఛార్జి షీట్‌దాఖలు చేశారు. మీరు బీజేపీ ఎంతగా ...మిగతా 2లో



## ఎమ్మెల్సీగా దాసోజు ప్రమాణం

హైదరాబాద్, మనం ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలచే ఎకగ్రీవంగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ చేత శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారంనాడు ప్రమాణం చేయించారు. వైస్ చైర్మన్ బండ ప్రకాశ్‌ల శ్రవణ్‌కు ఐడి కార్డు, బ్యాగు, డైరీని అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి పద్మారావుగౌడ్‌లు ఈ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా హజరయ్యారు. ఈ కార్యక్రమంలో శంబీపూర్ రాజు, బాల్క సుమన్, బీఆర్ఎస్ఎల్పీ ...మిగతా 2లో

## భూ భారతి ప్రయోజనాలు సామాన్యులకు చేరినప్పడే సార్థకత

**భూ సమస్యలు లేని తెలంగాణ లక్ష్యంగానే కొత్త చట్టం**

**పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు..**

**నేడు మద్దూర్‌లో ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి**



హైదరాబాద్, మనం బ్యూరో: భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని పేర్కొన్నారు. గురువారం నుంచి నిర్వహించనున్న భూ భారతి అవగాహన సదస్సులపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్న లక్ష్యంతో గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ అమలు ...మిగతా 2లో

### సీఎం సొంతూర్లో రైతు కమిషన్



సీఎం రేవంత్ రెడ్డి సొంత ఊరైన కొండారెడ్డిపల్లిలో రైతు కమిషన్ పర్యటించింది. కమిషన్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, భూమి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలో రైతులకు భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు.

# 18న భారత్ కు యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన సతీమణి ఉషాతో కలిసి 18న భారత్ కు విచ్చేయనున్నారు. వారి పర్యటన 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ మన దేశానికి రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే.

తన పర్యటనల్లో భాగంగా వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఉషా మన తెలుగమ్మాయే..**

ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# అనుమతి లేకుండా చెట్లు కూల్చేస్తరా?

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. అనుమతి లేకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లవలసి వస్తుందని తీవ్రంగా హెచ్చరించింది. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి ఉందా?, లేదా అనేది కీలకమని సుప్రీంకోర్ట్ ఈ సందర్భంగా పేర్కొంది.

**సుప్రీం వ్యాఖ్యలను స్వాగతిస్తున్నం..**

కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. 400 ఎకరాలకు సంబంధించిన భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని పునరుద్ధరించాలని చెప్పిన సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికైనా జ్ఞానోదయం కలుగుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

## భూ భారతి ప్రయోజనాలు సామాన్యులకు

# చేరినప్పడే సార్థకత

(మొదటి పేజీ తరువాయి)

చేసే నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామనీ, ఇందులో భాగంగా గురువారం నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలని కాజాపురం గ్రామంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టును తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆ తరువాత వికారాబాద్ జిల్లా పూడూరు, ఈనెల 18న ములుగు జిల్లా వెంకటాపురం,లో జరిగే సదస్సులో ఆ తరువాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగే సదస్సులో పాల్గొంటానని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భా భారతిని అమలు చేసే నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ఫార్మాట్‌లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందు రోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎలాంటి భూ సమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటిని ఎలా పరిష్కరించాలి రానున్న రోజుల్లో చేపట్టనున్న చర్యలు, భూ భారతి పోర్టల్‌పై భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్లాలి ? అనే విషయంపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూములు మినహా ప్రతీ దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వెల్లడించారు.

**భూ భారతి కరపత్రం విడుదల**

రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నది. భూ చట్టంలో ఏం ఉన్నదో ప్రతీ రైతుకు తెలిసేలా ఇందలోని కీలకాంశాలు, దాంతో పాటు ప్రతీ సెక్షన్ ద్వారా ఏఏ సేవలు అందిస్తారో తెలియజేసేలా బుధవారం కరపత్రాన్ని విడుదల చేశారు. రికార్డుల్లో తప్పొప్పులు, వారసత్వంగా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం వంటి అన్ని అంశాలను వివరిస్తూ నాలుగు పేజీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. వీటిని ప్రతీ అవగాహన సదస్సులో రైతులకు అందించేలా ఏర్పాట్లు చేశారు.

# స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

- **కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఏఐ చిత్రాన్ని ఆమె షేర్ చేశారంటూ నోటీసులు**
- **బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు**
- **మార్చి 31న చిత్రాన్ని రీట్వీట్ చేసిన స్మితా సబర్వాల్**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి, రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల అడవి విధ్వంసానికి సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిత్రాన్ని ఆమె పంచుకున్నారని చెబుతూ పోలీసులు ఈ నోటీసులు అందించారు. ఈ యేడాది మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన చిత్రాన్ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. అందులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) మష్రూమ్ రాక్ వద్ద చాలా బుల్డోజర్లు ఉన్నట్లుగా ఉంది. వాటి ముందు నెమలి, జింక ఉన్నాయి. ఈ చిత్రంపై విచారణ జరిపిన పోలీసులు అది నకిలీ చిత్రమని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు నోటీసులు ఇచ్చినట్లు గచ్చిబౌలి పీఎస్ ఎస్‌హెచ్ఓ మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద ఒక కేసును దర్యాప్తు చేస్తున్న అధికారి సాక్షులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# రూ. 29 వేల కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, మనం బ్యూరోః** ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్శితులై జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క అన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ రాజేందర్‌నగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థలో డిప్యూటీ సీఎం భట్టి సమక్షంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు టీజీ రెడ్కోతో ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జీపీఆర్ ఎస్ ఆర్య కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు దావోస్ వెళ్లినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు




ఎంవోయూ చేసుకున్నదని గుర్తు చేశారు. అదే విధంగా మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ.7500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. ఈ రెండు కంపెనీలు డీపీఆర్ చేసే పనిలో ఉన్నాయన్నారు. మరికొద్ది రోజుల్లోనే ఈ రెండు కంపెనీలకు చెందిన కొత్త ప్రాజెక్టులు రాష్ట్రంలో మొదలవుతాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రంలో 27 వేల కోట్ల పెట్టుబడులతో 5600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రై.లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో వస్తున్న పెట్టుబడులతో ప్రజల విద్యుత్ అవసరాలు అధిగమించడానికి త్వరితగతిన ముందుకు వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో 15,623 మెగావాట్ల గరిష్ట పీక్ డిమాండ్ చేరుకున్నప్పటికీ పకడ్బందీ వ్యూహంతో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు సరఫరా చేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా అనేక రకాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు పెరుగుతాయని కొన్ని సంస్థలు అధ్యయనం చేసి కేంద్రానికి పంపిన నివేదికల ఆధారంగా 2029-30 నాటికి 24, 215 మెగావాట్ల గరిష్ట డిమాండ్, 2034-35 నాటికి 31.809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నామనీ, దీనికి అనుగుణంగా విద్యుదుత్పత్తి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళుతున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# మానవీయ కోణంలో చూడాలె

(మొదటి పేజీ తరువాయి)

గేమ్ ఛేంజర్‌లా నిలుస్తుందని పేర్కొన్నారు. బుధవారం ప్రజా భవన్‌లో యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని సాధారణ సంక్షేమ పథకంగా చూడొద్దని బ్యాంకర్లను కోరారు. మానవీయ కోణంలో ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సుదీర్ఘ సమావేశాలు నిర్వహించి ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో స్వయం ఉపాధి పథకాలకు ఏనాడూ ఏ ప్రభుత్వం కేటాయింపులు చేయలేదని తెలిపారు. కొలువుల కోసం కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల పాటు నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించబడుతుందన్నారు. ఈ పథకం రూపకల్పన, ఎంపికైన వారికి శిక్షణపై తీవ్ర కసరత్తు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.6000 కోట్లు ఖర్చు పెడుతుందనీ, బ్యాంకర్లు రూ.1600 కోట్లు ఇవ్వడానికి ముందుకు రావాలన్నారు. ఈ పథకంలో భాగంగా లబ్దిదారులకు ప్రభుత్వ వాటా విడుదల చేయగానే బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని విడుదల చేయాలని కోరారు. ఈ పథకం కింద లబ్ది పొందే యువకులకు వ్యాపారం చేసుకోవడం, లాభాలు సాధించడం పైన అధికారులు కనీసం మూడు నుంచి 15 రోజుల పాటు శిక్షణ ఇస్తారనీ, వ్యాపారంలో ఇబ్బందులు ఏర్పడితే శిక్షణ సంస్థలు మద్దతు ఇస్తాయని బ్యాంకర్లకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ బ్యాంకులు మాత్రమే ఉంటాయనీ, మరికొన్ని ప్రాంతాల్లో రూరల్ బ్యాంకులు మాత్రమే ఉంటాయనీ, ఈ పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు, బ్యాంకర్లతో త్వరలో సమావేశం సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అర్హులకు శాంక్షన్ లెటర్లు అందజేసిన తరువాత రాష్ట్రస్థాయిలో మరోసారి బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## వక్ఫ్ చట్ట రూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదు?

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. వందల ఏండ్ల నాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై నిరసనల సందర్భంగా హింస చోటు చేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరపున కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, న్యాయవాది హుజేఫా అహ్మదీ సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

# గాంధీ కుటుంబానికి చెందినందునే నన్ను టార్గెట్ చేస్తున్నరు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బంది పెడితే.. మేం అంతగా బలపడతాం. మాకు ఎదురయ్యే ప్రతిసవాలును దాటుకొని ముందుకు వెళతాం. కానీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు వాటిని దుర్వినియోగం చేస్తుండటంతో ఇక ప్రజలు ఆ సంస్థలను విశ్వసించరని నా అభిప్రాయం. అదే నేను బీజేపీలో ఉండి ఉంటే.. పరిస్థితి వేరుగా ఉండేది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నేను రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు'' అని వాద్రా మీడియాకు తెలిపారు. ఇక ఈ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఈడీ విచారణలో అడుగుతున్న ప్రశ్నలకు 2019లోనే సమాధానం ఇచ్చానని, మళ్లీ ఇప్పుడు అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో తెలియడం లేదు అని వ్యాఖ్యలు చేశారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్లోని శికోపూర్లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్ కు భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతున్నది.

## ఎమ్మెల్సీగా దాసోజు

# ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయ కార్యదర్శి రమేష్‌రెడ్డి,బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌తో పాటు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

**ఇది.. నాకు రాజకీయ పునర్జన్మ : దాసోజు**

అనంతరం రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ... పద్దెనిమిది యేండ్లు రాజకీయ కార్యకర్తగా ఉన్నానని అన్నారు. ఎమ్మెల్సీగా అవకాశమిచ్చిన, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాకు రాజకీయ పునర్జన్మ ఇచ్చారని పేర్కొన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవితలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీగా.. నాకు దక్కిన ఈ అవకాశాన్ని కేసీఆర్ మూడవ సారి సీఎం అయ్యేందుకు వినియోగిస్తానని దాసోజు స్పష్టం చేశారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలనను అంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నా చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేస్తానని చెప్పారు. కేసీఆర్‌కు శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. ఇక, చివరగా ఈ రోజు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ దాసోజు శ్రవణ్ ధన్యవాదాలు తెలిపారు.

# సహాయక చర్యలపై సాంకేతిక కమిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 16:** ఎస్ఎల్బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్ఆర్ఎస్ డైరెక్టర్, బీఆర్వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉంటారు.

ఎస్ఎల్బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ సూచనలు చేయాల్సి ఉంటుంది.

ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.

# కాంగ్రెస్ చేసిన విధ్వంసం ఎంతటిదో సుప్రీం తేటతెల్లం చేసింది

- **ప్రభుత్వ భూములు, పర్యావరణాన్ని కబళించాలని చూసిండ్రు?**
- **మాజీ మంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** ఒక బాధ్యత గల ప్రభుత్వం.. కావాలనే సెలవు దినాల్లో బుల్డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైందన్నారు. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించిందన్నారు.

## ఆ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో ఎందుకు చేరిండ్రో?

- **ఎమ్మెల్యేల పనితీరుపై సంజయ్‌కి 108వ ర్యాంకు**
- **ఓసారి ముఖ్యమంత్రి, మరోసారి ధర్మపురి అరవింద్‌తో కనిపిస్తుండ్రు**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆశ్చర్యం కలిగించిందని, ఆయన ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నారో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆయన డబ్బు కోసమే అధికార పార్టీ వైపు వెళ్లారని అందరూ అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఏదైనా చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఆయన పార్టీ మారాల్సిన అవసరం ఉండేది కాదని అన్నారు. ఇటీవల ఎమ్మెల్యేల పనితీరుపై ర్యాంకులు ఇచ్చారని, 119 మంది ఎమ్మెల్యేల్లో సంజయ్కు 108వ ర్యాంకు వచ్చిందని ఆమె ఎద్దేవా చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే ఎంత గొప్పగా పని చేస్తున్నారో ఈ ర్యాంకును బట్టి తెలుస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఆయన ప్రజా సమస్యలపై ఎప్పుడు మాట్లాడలేదని, ఒక్కసారైనా నోరు విప్పింది లేదని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్ ఒకసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కనిపిస్తారని, మరోసారి బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌లో కలిసి కనిపిస్తారని, ఆయన అయోమయంలో ఉన్నట్లుగా ఉందని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ జగిత్యాలకు రావాల్సిన పథకాలు, నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# హిందువులపై దాడులకు కుట్ర

- **మదర్సాలలు, మసీద్‌లలో కొన్ని మతోన్మాద సంస్థలు, అనుమానిత వ్యక్తులు తిష్టవేసిండ్రు?**
- **ముస్లీం మతోన్మాద సంస్థల నిరసనలకు అనుమతించవద్దు**
- **లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను ఓవైసీ కుటుంబం కాజేసిండ్రు?**
- **తెలంగాణ డీజీపీని కలిసిన వీహెచ్‌పీ ప్రతినిధి బృందం**



**హైదరాబాద్, మనం ప్రతినిధిః** వక్ఫ్ బోర్డు (అమెండ్‌మెంట్) చట్టాన్ని వ్యతిరేఖంచే ముసుగులో కొన్ని ముస్లీం మతోన్మాద సంస్థలు హిందువులపై దాడులకు కుట్రలు చేస్తున్నారని విశ్వహిందూ పరిషత్ ఆరోపించారు. తెలంగాణా వ్యాప్తంగా మదర్సాలలు, మసీద్‌లలో కొందరు అనుమానిత వ్యక్తులు పెద్దఎత్తున తిష్టవేసినట్లు తమకు సమాచారం ఉందన్నారు. ముస్లీం మతోన్మాద సంస్థల నిరసన కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో కూడా వారికి అనుమతించవద్దు అని వారు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డిని కలిసి విశ్వహిందూ పరిషత్ నేతలు వినతిపత్రం అందజేశారు. లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులను కాజేసిన ఓవైసీ కుటుంబం.. హైదరాబాద్‌లో మతఘర్షణలు సృష్టించాలని ప్రయత్నిస్తుందని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సునితారెడ్డి, వీహెచ్‌పీ జాతీయ మత మందిర్ విభాగ్ సంయోజక్ ఎం. రామరాజ్‌లు డీజీపీని కలిసి వివరించారు. ఎంఐఎం నేతలు తెలంగాణాలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. తెలంగాణా వ్యాప్తంగా ఉన్న బంగ్లాదేశ్, రోహ్యింగ్యా ముస్లీంలపై చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఐఎస్ఐఎస్ జెండాల ఎగరవేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఉరుములు, మెరుపులతో మరోమారు వడగండ్ల వాన

- **తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో వేగంగా గాలులు వీయొచ్చు**
- **3 రోజుల పాటు వర్షాలు కురువొచ్చని వెల్లడి**
- **ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందన్న హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



**హైదరాబాద్, మనం ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాగల మూడు రోజులు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# నేటి నుండి మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు

● **కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, ఏప్రిల్ 16 ( మనంప్రతినిధి ):** నేటి (17.4.2025) నుండి ఈ నెల 30 వరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన భూ భారతి కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలోని రైతు వేదిక లేదా ఇతర ప్రాంతాలలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు పాల్వంచ రైతు కేంద్రంలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాచారెడ్డి మండలం గజియా నాయక్ తాండా రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని, 19 న ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రైతు వేదికలో, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు నాగిరెడ్డిపేట రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21 నా పిట్లం మండల కేంద్రంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, పెద్ద కొడప్ గల్ రైతు వేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 22 న రామారెడ్డి లో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు రైతువేదికలో, బిక్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు, 23 న గాంధారి రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, సదాశివనగర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 24 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు మున్నూరు కాపు సంఘం, వీక్లీ మార్కెట్ కామారెడ్డి లో, తాడ్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు , రాజంపేట రైతువేదికలో 3.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 న జుక్కల్ రైతు వేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, బిచ్కుంద శాంతి మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 26 న బీబీపేట్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, దోమకొండ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 28 న నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మహమ్మద్నగర్ రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు, బాన్సువాడ రెడ్డి సంఘం లో మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు, 29 న డోంగ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, మద్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 వరకు, 30 న బిర్కూర్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, నసురుల్లబాద్ రైతువేదిక లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయని కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులకు 200 మందికి తక్కువ కాకుండా మండలంలోని ప్రజలు, రైతుల ను ఆహ్వానించాలని, ముఖ్యంగా ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.



# అక్రమ కట్టడాలు, షాపులపై ఉక్కుపాదం

**చేవెళ్ల, ఏప్రిల్ 16(మనం న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీలోని అక్రమ కట్టడాలు, షాపులపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. చేవెళ్ల టౌన్ ప్లానింగ్ అధికారిని నిహారిక సిబ్బంది ట్రాఫిక్ పోలీసులు కలిసి జాతీయ రహదారి వెంట ఉన్న అక్రమ కట్టడాలను షాపులను తొలగింపజేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారిని నిహారిక మాట్లాడుతూ....మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని, అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ట్రాఫిక్ సిఐ వెంకటేశం మాట్లాడుతూ... రోడ్డు పక్కన షాప్ ల వల్ల వినియోగదారులు వారి వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలగడమే కాకుండా యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉన్నందున వాటిని తీసివేయడం జరిగిందని తెలిపారు .వాహనదారులు తమ వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయకూడదని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు , చేవెళ్ల ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 16(మనం న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోనిబాలాజీ నగర్ , కృష్ణారెడ్డి నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ... ఈ వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూసుకుంటామని, సీసీ రోడ్లు, డ్రైనేజీ , వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు , నర్సింలు యం. శ్రీనివాస్, సత్యం , తిరుపతి , నర్సింలు గౌడ్ , శ్రీనివాస్ , మల్లేష్ లక్ష్మీకాంత్ రెడ్డి , ఆనంద్ , నవీన్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి

● **కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, ఏప్రిల్ 16 ( మనం ప్రతినిధి) :** కామారెడ్డి పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నూతనంగా కొనుగోలు చేసిన నీటి




ట్యాంకర్లకు బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, పట్టణంలో నీటి సరఫరాకు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో ఇప్పటికే 8 ట్యాంకర్ల ద్వారా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, పట్టణ విస్తీర్ణం పెరగడం, నీటి ఎద్దడి తలెత్తడంతో కొత్తగా 50 లక్షల రూపాయలతో ఐదు నీటి ట్యాంకర్లు కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటిని సరఫరా చేసి ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులకు సూచించారు. అలాగే 40 లక్షలతో కొనుగోలు చేసిన జె.సి.బి. కి కూడా పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియ కొనసాగే నా తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని మున్సిపల్ బోర్ల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న వాటిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్కీ డ్రా పద్ధతిలో షాపుల కేటాయింపు

● **మున్సిపల్ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్16( మనంన్యూస్):** లక్కీ డ్రా పద్ధతిలో శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న నగరపాలక సంస్థ షాపులను కేటాయించడం జరగిందని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతి లో బుధవారం నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలో గల షటర్లకు లక్కీ డ్రా జరగింది. మొత్తం 26 షటర్లకు 261 మంది వ్యాపారులు దరఖాస్తులు చేస్కోగా నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఆద్వర్యంలో రిజర్వేషన్ వారిగా లక్కీ డ్రా తీసి షాపులను కేటాయించారు.

ఎస్సీ కెటగిరి కి 4,ఎస్టీ కెటగిరి కి 2, వికలాంగుల కెటగిరి 1, నాయిబ్రాహ్మన కేటగిరీ 1 కేటాయించగా మగిలిన వాటిని జనరల్ కెటగిరీలో డ్రా పద్దతి లో కేటాయించారు. వారం రోజుల్లో షాపులు దక్కించుకున్న వారు నగరపాలక సంస్థ తో అగ్రిమెంట్ చేస్కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కు చెందిన శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని 26 షాపులకు లక్కీ డ్రా నిర్వహించామని రిజర్వేషన్ ప్రకారం మున్సిపల్

నిబంధన మేరకు మొత్తం షాపులను లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిని కొనసాగించి షాపులను కేటాయించామని తెలిపారు. గతంలో ఎక్కడైనా నగరపాలక సంస్థ కు చెందిన షాపులను పొందిన వారికి అవకాశం ఇవ్వకుండా కొత్త వ్యాపారులకు కేటాయించామని తెలిపారు. ఒక్క కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ షాపులు పొందిన వారు నడపించకుండ వేరే ఇతరులకు అద్దెకు కేటాయిస్తే అలాంటిది మా దృష్టికి వస్తే సంబంధించిన షాపు యజమాని అగ్రిమెంట్ రద్దు చేసి వేరే ఇతరులకు కేటాయిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం షాపులను ఇతరులకు అద్దేకు ఇవ్వరాదని తెలిపారు. ఈ లక్కి డ్రా లో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఆర్వో భూమానందం, రెవెన్యూ సిబ్బంది భూమయ్య తదతరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కాలే సహకారంతో ఊరెళ్ల వార్డును అభివృద్ధి చేస్తాం



**చేవెళ్ల, ఏప్రిల్ 16(మనం న్యూస్ ):** ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరేళ్ల వార్డును అభివృద్ధి చేస్తామని చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఎండి జహంగీర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఊరేళ్ళ వార్డులోని ఎస్సీ కాలనీలో రూ. ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సిసి రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామని . ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండ్ల రవి, ఖాన్ పాషా, చాకలి రవి, బ్యాగరి యాదయ్య, సంజీవయ్య, ఏర్పుల రాజు, బాయికాడి యాదయ్య, కరికే శ్రీపాల్, గంగారాం అశోక్, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ జాతర

**హుజురాబాద్‌టౌన్,ఏప్రిల్16( మనంన్యూస్):** పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హుజూరాబాద్ ఆధ్వర్యంలో హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. పోషణ జాతరలో భాగంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, చేతుల పరిశుభ్రత, మిషన్ భగీరథ నీటి ప్రాధాన్యత ప్రయోగం వంటివి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన కూరగాయల సంత ను పరిశీలించి వారి నుండి కూరగాయలు కొనుగోలు చేశారు. పోషణ పక్వాడలో భాగంగా పోషణ జాతరను పరిశీలించిన అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. 25 మంది గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడలో భాగంగా ఈనెల 22 వరకు పోషకాహార ప్రాధాన్యతను తెలిపే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పిడి వేణు మాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, తహసిల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, సిడిపిఓ సుగుణ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**రామడుగు ,ఏప్రిల్ 16.(మనం న్యూస్ ) :** రామడుగు మండలం సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వెలిచాల , కొక్కేరకుంట, దేశారాజ్ పల్లి ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వెదిర గ్రామంలో బుదవారం చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి కటి ంగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమమే ప్రధాన ద్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహకం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు ఏ ఎం సి చైర్మన్ తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు వైస్ చైర్మన్ పిండి సత్యం,బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచులు కోల రమేష్, కాడ శంకర్, బాలా గౌడ్ , పంజాల శ్రీనివాస్, అనుపురం పరశురాం మార్కెట్ కమిటీ సింగిల్ విండో డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ యువక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్16 (మనంన్యూస్):** సామాజిక కార్యకర్త, బీజేవైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి జన్మదినోత్సవాన్నిపురస్కరించుకొని శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కంటి వైద్యులు రమణ చారి హాజరై ముందుగా శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు . శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే గొప్పదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి , నిండు ప్రాణాన్ని కాపాడడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంద న్నారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 44 మంది యువకులను డాక్టర్ రమణాచారి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి ,ప్రమోద్ రావు ,భూపతి రావు ,శివాలయం అరుణ్, శ్యామ్,హరీష్,శివ తదితరులుపాల్గొన్నారు.




# అన్ని బ్రాహ్మణ సంఘాల సమన్వయ కర్తగా బసవరాజు శ్రీనివాస్

**రంగారెడ్డి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** దశాబ్ద కాలంగా దేశవ్యాప్తంగా సంఘ సేవ, సామాజిక సేవలందిస్తున్న బసవరాజు శ్రీనివాస్ ని సమన్వయ కర్తగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాహ్మణుల తరపున, సంఘాల తరపున ప్రభుత్వంతో మరియు సమాజంలో బ్రాహ్మణుల పై జరుగుతున్న దాడుల



పరిరక్షణకు ఈ సమన్వయ కమిటీ ద్వారా ముందుకు వెళతామని బసవ రాజు శ్రీనివాస్ తెలిపారు. అన్ని సంఘాల వారు, వారి కార్యక్రమాలు చేసుకుంటూ, బ్రాహ్మణుల సమస్యలు, హక్కుల కొరకు చేపట్టే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటామని విచ్చేసిన అన్ని సంఘాల నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మంగపతిరావు, దర్శనం శర్మ, ప్రమోద్ కొఠారి, మునిపల్లె శ్రీనివాస్, వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ, మోత్కూరు రాము, జోషి గోపాల్ శర్మ, నందిరాజు లక్ష్మీనారాయణ, వైష్ణవి ప్రసాద్, గోపి కృష్ణమాచార్యులు, వక్కలంక శ్రీనివాస్, చారి, కృష్ణమోహన్, దేశాయ్, ఉప్పల బాలసుబ్రమణ్యం, వనం కృష్ణవేణి, నరేంద్ర చారి, బండారు రాంప్రసాద్ రావు, రాఘవరావు, రామచంద్రమూర్తి పాల్గొన్నారు.



# సంప్రదాయాలను గౌరవిస్తాం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్, ఏప్రిల్ 16(మనంప్రతినిధి):** బంజారా సంప్రదాయాలను గౌరవిస్తూ పీఠాధిపతి రామారావు మహారాజ్ మనవడి కి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలకడం జరిగిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసానికి పోవారాఘడ్ పీఠాధిపతి రామారావు మహరాజ్ మనవడు శ్రీ శ్రీ చంద్రశేఖర్ మహరాజ్ బంజారా సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ,మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, హరిప్రియ నాయక్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు,వాల్యా నాయక్, రాంబల్ నాయక్, రామచంద్ర నాయక్, రూప్ సింగ్, పలువురు బంజారా మత పెద్దలు. కలిశారు.

## యాంత్రిక లోకం

అందరమూ పక్కపక్కనే కూర్చుంటాం
ఎవరిలోకంలోవాళ్లం
విహరిస్తుంటాం
అన్ని బంధాలు
ఫోను బంధం ముందు దిగదుడుపే
ఎవరున్నాపోయినా బతుకొచ్చు
పిల్లపోయినా తల్లి పోయినా
ఎవరు పోయినా దిగులు లేదు
అదొక్కటి వుంటే చాలు
అదిలేని బతుక్కు అర్థంలేదు
ఒకరికళ్లకు మరొకరు కనపడరు
చూసేవాళ్లకు వాళ్లున్నారు
తాము ఉన్నట్టు వాళ్లకు తెలియదు
అంత ఏకాగ్ర ప్రపంచం
మరెక్కడా చూడం
ఎవరీ లోకం నుంచి
సెలవుతీసుకున్నా ఏమీకాదు
ఏగుండే చెరువు కాదు
ఫోను ఆన్ చేస్తే చాలు..
ఇపుడు మనిషి ఒంటరి కాదు
ఓదార్చే అవసరంలేదు జీవన్ మృతులకు
ఏ బంధాలూలేవు
ఫోను బంధం తప్ప

- హిమజ్వాల

## నిర్వచనం

కవిత్వం
వికసిత పుష్పం
పరిమళం దాని భాష
ఆకర్శిత నైజం ఒంటిగుణం
కొండ, పిట్ట, మేఘం,జలం, నరుడు
పంచ ప్రాణాలు
వాటికి
జవం, జీవనం
సవ్యంగా, నవ్యంగా అందించటమే
దాని పని, పనితనం

- దాసరాజు రామారావు

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.

- ఎడిటర్

# సంస్కర్త వీరేశలింగం పంతులు

**'తన దేహము తన గేహము**
**తన కాలము తన ధనంబు తన విద్య జగ**
**జ్జనులకే వినియోగించిన**
**ఘనుడీ వీరేశలింగకవి జనులార!'**

వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లాలోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ రంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు. వీరేశలింగం స్త్రీ విద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు.

ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి (హితకారిణీ సమాజం 1905) అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130కి పైగా గ్రంథాలు రాసాడు. అన్నీ తెలుగులో అరుదైనగ్రంథాలే. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు

వీరేశలింగం చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. సంఘం లోని అవకతవకలను ఎత్తి చూపడం, దురాచారాల నిర్మూలన, ప్రభుత్వ వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని ఎత్తిచూపి, అవినీతిపరులను సంఘం ముందు పెట్టడం వివేకవర్ధని లక్ష్యాలని ఆయన మొదటి సంచికలో తెలియజేసాడు. చెప్పడమే కాదు, అలాగే నడిపాడు కూడా. వివేక వర్ధని అవినీతిపరుల పాలిట సింహస్వప్నమయింది.

కందుకూరికి సమకాలిక ప్రముఖుడైన కొక్కొండ వెంకటరత్నం పంతులుతో స్పర్ధ ఉండేది. కందుకూరి వివేకవర్ధని స్థాపించిన తరువాత కొక్కొండ హాస్య వర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆ పత్రికకు పోటీగా కందుకూరి హాస్య సంజీవిని అనే హాస్య పత్రికను ప్రారంభించాడు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని కందుకూరి ఈ పత్రికలోనే ప్రచురించాడు. ఎన్నో ప్రహసనాలు, వ్యంగ్య రూపకాలు ఈ పత్రికలో ప్రచురించాడు.

ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి (హితకారిణీ సమాజం 1905 లో) అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ



కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. తాను నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తూచ తప్పకుండా పాటించిన వ్యక్తి ఆయన.

**సంఘ సంస్కరణ కార్యక్రమాలు**

వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషులతో పెనవేసుకు పోయింది. ఒకదానినుండి మరో దానిని విడదీసి చూడలేము. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి. అటువంటి దురాచారాలపై ధ్వజమెత్తి తన సంస్కరణాభిలాషను నిరూపించుకున్నాడు.

వివేకవర్ధని పత్రిక ద్వారా అవినీతిపరులపై యుద్ధం సాగించి వారిని హడలెత్తించాడు. సంఘంలోని ఇతర దురాచారాలపై ప్రజలను చైతన్యవంతులను చెయ్యడానికి పత్రికను ఆయుధంగా వాడుకున్నాడు. సంఘసంస్కరణకై ప్రవచనాలు మాత్రం చెప్పి ఊరుకోలేదు, స్వయంగా అందుకై నడుం కట్టి కార్యరంగంలోకి దూకాడు. ఆ రోజుల్లో స్త్రీలకు విద్య అవసరం లేదని భావించేవారు. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, కుల నిర్మూలనకు ఆయన అకుంఠిత దీక్షతో పనిచేసాడు. వేశ్యా వ్యవస్థ పాతుకుపోయిన ఆ రోజుల్లో దానికి వ్యతిరేకంగా వివేకవర్ధనిలో వ్యాసాలు రాసాడు.

ఆయన చేసిన ఇతర సంస్కరణ కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేసాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్టమొదటి వితంతు వివాహం చేశాడు. తొమ్మిదేళ్ళ బాల వితంతువు గౌరమ్మ తిరువూరు తాలూకా రేపూడికి చెందిన పిల్ల. వరుడు గోగులపాటి శ్రీరాములు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకు దారి తీసింది. పెళ్ళికి వెళ్ళినవాళ్ళందరినీ సమాజం నుండి వెలి వేశారు. సమాజం నుండి ఎంతో ప్రతిఘటన ఎదురైనా పట్టుబట్టి సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. పైడా రామకృష్ణయ్య, ఆత్మూరి లక్ష్మీ నరసింహం, బసవరాజు గవర్రాజు వంటి మిత్రులు, ఆయన విద్యార్థులూ వీరేశలింగానికి అండగా నిలిచారు. ఆయన భార్య కందుకూరి రాజ్యలక్ష్మమ్మ భర్తకు బాసటగా ఉంది. స్త్రీల కొరకు సతీహిత బోధిని అనే పత్రికను కూడా నడిపాడు. 1887 సంవత్సరంలో సంఘ సంస్కరణ సమాజాన్ని స్థాపించి, మతమనే ముసుగులో అధోగతిలో ఉన్న హైందవ సమాజంలోని దురాచారాలపై విప్లవం ప్రారంభించాడు. మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన ఎదురొడ్డి నిలిచాడు.

సంఘసేవలో వీరేశలింగం ఎంత కృషి చేసాడో, సాహిత్యంలోనూ అంతే కృషి జరిపాడు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవాడు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవాడు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకడు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో ప్రతిభ కలవాడు కందుకూరి.

ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు రాసాడు. స్వీయ చరిత్ర రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు. సంగ్రహ వ్యాకరణం వ్రాసాడు. నీతిచంద్రిక (తెలుగు పంచతంత్రం) లోని సంధి, విగ్రహం భాగాలను చిన్నయసూరి వదిలివేయగా వీరేశలింగం పూర్తి చేసాడు.

రాజశేఖర చరిత్రము - తొలి తెలుగు సాంఘిక నవల. ఆంగ్లంలో ఆలివర్ గోల్డ్‌స్మిత్ వ్రాసిన 'వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డ్' అనే నవలకూ దీనికీ కొన్ని పోలికలున్నాయి. అయితే ఆ నవల కొంత ఉపకరించిందనీ, కాని ఇది అనువాదం కాని అనుకరణ కాని కాదని వీరేశలింగం చెప్పాడు.

సత్యరాజా పూర్వదేశ యాత్రలు-ఆంగ్లంలో 'జోనాథన్ స్విఫ్ట్' రాసిన 'గల్లివర్స్ ట్రావెల్స్' ఆధారంగా రాశాడు. ఇందులో సమాజపు వికృత సంఘటనలను అవహేళన చేశాడు. 'ఆడ మళయాళం' అనే పదం ఇందులోంచే వచ్చిందే. ఈ రచయిత సాంఘిక అనర్థములను దునుమాడెను' అని 'రాయసం వెంకట శివుడు' ప్రశంసించాడు. సుమారు 50 కి పైగా రాసిన ప్రహసనాలు 'హాస్య సంజీవని' పేరుతో మూడు భాగాలుగా ప్రచురితమయ్యాయి.

**(నేడు వీరేశలింగం పంతులు జయంతి 1848 ఏప్రిల్ 16)**

**- తంగెళ్లపల్లి దీప్తి**

# గ్రూప్-1పై ఆది నుంచీ అనుమానాలు



రాష్ట్రంలో ఉన్నతమైన పరిపాలన ఉద్యోగంగా గ్రూప్-1ను భావిస్తారు. ఆ సర్వీస్ సాధించాలని,మెజార్టీ నిరుద్యోగుల కల. ఈ క్రమంలో మూడేళ్ల కింద వేసిన గ్రూప్ -1 నోటిఫికేషన్ కు గతేడాది అక్టోబర్ లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ మూడేళ్ల ప్రయాణంలో ఈ నోటిఫికేషన్ అనేక అవాంతరాలను ఎదుర్కొన్నది. ప్రిలిమ్స్ ఎగ్జామ్ లీక్ కావడం, తదుపరి కొత్త నోటిఫికేషన్ రావడం ఇలా అనేక సమస్యలతో ముందుకు సాగింది. ఈ క్రమంలో ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ సెలక్షన్ కు జీవో 29ను తీసుకురావడం జరిగింది. సామాజిక న్యాయానికి విరుద్ధంగా జీవోను తీసుకురావడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకెళ్లి మెయిన్స్ పరీక్ష నిర్వహించింది. ఇప్పుడు మెయిన్స్ పరీక్ష అనంతరం తుది ఫలితాలు విడుదల చేసింది. ఇక్కడ కూడా గందరగోళ పరిస్థితులను నెలకొన్నాయి. పరీక్ష ఫలితాల్లో దాదాపు 80 నుంచి 90 శాతం వరకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అధిక మార్కులు రావడం జరిగింది. వారికే సర్వీస్ వస్తుంది. తెలుగు మీడియం విద్యార్థులలో కేవలం 10 నుంచి 20 శాతం లోపు విద్యార్థులకే సర్వీస్ వస్తుంది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో భారీ లోటుపాట్లు జరిగాయని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు హైకోర్టులో కేసులు కూడా వేశారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తుంది. అంతేకాకుండా భారీ స్కాం కూడా జరిగిందని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరి దీనంతటిని చూస్తే అసలు గ్రూప్- 1 నియామకంలో పారదర్శకత ఏ మేరకుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు గ్రూప్-1 మెయిన్స్ రాసిన వేలాది మంది విద్యార్థులు నైరాశంలోకి వెళ్లారు. దీని ప్రభావం తెలుగు మీడియం విద్యార్థులపై చాలా ఉంది.

**ఆది నుంచి అనుమానాలు**

ప్రతిష్టాత్మక భావించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో విద్యార్థులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ సెలక్షన్లో జీవో 29 తీసుకురావడమే దీనికి కారణం. ఈ జీవోతో సామాజిక రిజర్వేషన్లుకు తూట్లు పొడిచారు. దీని ద్వారా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలను మరియు బీసీలకు కూడా అన్యాయం జరిగింది.ఈ జీవో ప్రభావం తుది ఫలితాలపై కూడా పడింది. ఇక్కడ సామాజిక వర్గాల వారీగా సెలక్షన్స్ తగ్గిపోయాయి. ఓపెన్ అభ్యర్థులకు ఎక్కువ అవకాశాలు ఏర్పడ్డాయి. టాప్ 100 లో ఎస్సీ ఎస్టీ సెలక్షన్స్ వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. బీసీలలో కూడా అంతగా లేరు. నాన్ లోకల్ వారికి అవకాశాలు పెరిగాయి. ఇంత ప్రభావాన్ని చూపిన జీవో 29 పై అటు ప్రభుత్వం, ఇటు కోర్టులలో కూడా చర్చకు రాకపోవడం విస్మయం కలిగిస్తుంది. చట్టాలు, శాసనాల రాజ్యాంగ బద్ధతను ప్రశ్నించే కోర్టులు జీవో 29పై చర్చించకపోవడం అభ్యర్థుల్లో కోర్టులపై నమ్మకం సన్నగిల్లుతుంది. ఇప్పటికే జీవో 29 రద్దు చేయాలని ఢిల్లీలో గత కొన్ని రోజులుగా విద్యార్థులు ధర్నా చేస్తున్నారు. జీవో 29ను రద్దుచేసి పాత జీవో 55 ప్రకారం మెయిన్ సెలక్షన్ లిస్ట్ తీయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుంది.

**మీడియం ప్రధాన సమస్యగా మారింది**

తెలంగాణ ప్రాంతంలో తెలుగు అధికారిక భాషగా ఉంది. దాదాపు 40 శాతం మంది విద్యార్థులు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు తెలుగులో రాశారు. కానీ చివరికి ఫైనల్ సెలక్షన్ వచ్చేసరికి కేవలం 10 నుంచి 20 శాతం మాత్రమే తెలుగు మీడియం ఎంపిక అవుతున్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అధికంగా ఎంపిక కావడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా ఇక్కడ మూల్యాంకనం సరిగ్గా జరిగిందా? జరగలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం మూడు నెలల సమయంలోనే 21 వేల మంది విద్యార్థుల పేపర్లు ఎలా దిద్దారు అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కొందరు పక్క పక్కన ఉన్న విద్యార్థులకు ఒకే రకమైన మార్కులు రావడం, కొన్ని ఎగ్జామ్స్ సెంటర్లోనే అత్యధిక మార్కులు రావడం వంటి సంఘటన పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. నామమాత్రం రాసిన సగటు ఇంగ్లీష్ మీడియం అభ్యర్థికి వచ్చిన మార్కుల కన్నా ఎంతో విశ్లేషణాత్మకంగా రాసిన తెలుగు మీడియం అభ్యర్థులకు రాకపోవడం విస్మయం కలిగిస్తుంది. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులే తెలుగు మీడియంలో రాస్తుంటారు. వీరికి తీవ్ర అన్యాయం జరిగింది. అంతేకాకుండా ఉర్దూ మీడియంలో రాసిన 9 మంది విద్యార్థుల్లో దాదాపు 6 నుంచి 7 గురు విద్యార్థులకు సర్వీస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ. అసలు తెలుగు మీడియంలో మెటీరియల్ లభించడమే గగనంగా మారింది. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నెన్స్, పర్యావరణంలో సరైన మెటీరియల్ తెలుగులో ఇప్పటికీ లేదు. అలాంటిది ఉర్దూ మీడియంలో ఎలా లభించింది? యూ పి ఎస్ సి సివిల్ సర్వీస్ మెయిన్స్ లో 50 శాతం మార్కులు దాటడమే కష్టం. అలాంటిది టీజీపీఎస్సీ మూల్యాంకనంలో 60 శాతం మార్కులు దాటడం లోప భూయిష్టమైన మూల్యాంకనానికి నిదర్శనం. మెయిన్స్ పరీక్ష అనేది అభ్యర్థుల జీవితాలను తీర్చిదిద్దే. అలాంటిది ఇష్టారీతిన జరిగిన మూల్యాంకనం వల్ల మెజార్టీ అభ్యర్థులు నష్టపోయారు. ముఖ్యంగా తెలుగు మీడియం వాళ్లకు తీవ్ర నష్టం జరిగింది. భవిష్యత్తులో తెలుగులో గ్రూప్-1 రాయాలంటే భయపడుతున్నారు. కావున ప్రస్తుతం విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఒక 12 సంవత్సరాల తర్వాత గ్రూప్- 1 నోటిఫికేషన్ పడింది.

మెయిన్స్ మూల్యాంకంలో ఇష్టా రీతిన మార్కులు వేసి నాణ్యతకు పాతర వేశారు. నాణ్యతలేని విద్యార్థులకు సర్వీసు వస్తే తీవ్ర నష్టం జరుగుతుంది. గ్రూప్-1 పోస్టులకు విలువ తగ్గిపోతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుద్యోగుల పక్షాన నిలబడాలి. అభ్యర్థుల అసహనం చెలరేగితే దాని ప్రభావం ఎలా ఉంటుందో గత ప్రభుత్వం కూడా చూసింది. మూల్యాంకన వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మెయిన్స్ పరీక్ష విధానంలో మార్పులు తీసుకురావాలి. ముఖ్యంగా ప్రమాణాలతో కూడిన ప్రశ్నలు అడుగుతూ ఆబ్జెక్టివ్ విధానంలో ప్రశ్న పత్రాన్ని తీసుకురావాలి. గ్రూప్- 1పై ఉన్న అనుమానాలు, ఆందోళనలన్నీ తొలగించాలి. అవసరమైతే యూపీఎస్సీ సహాయం తీసుకోవాలి. నియామకాలలో పారదర్శకత ఉన్నప్పుడే అభ్యర్థులకు భవిష్యత్తు నియామకాలలో చదవడానికి ఆసక్తి చూపెడతారు.ప్రభుత్వాలు కూడా ప్రశాంతంగా ఉంటాయి .

**- సంపతి రమేష్ మహారాజ్**
7989579428

## అగ్నిపరీక్ష



అడుగు బయట పెడితే అగ్గిగుండం తొక్కినట్టు
అరికాళ్ళు బూరెల్లెక్క ఉబ్బుతున్నాయి

అతి దాహం సూర్యుడు
త్రాగడానికి చెరువు నీళ్ళు సరిపోక
ఒంట్లో ఉన్న నీరంతా జుర్రుతున్నడు

నీళ్ళముఖం చూడక ఏండ్లు ఏండ్లయినట్టు
చలివేంద్రం కనబడితే కుండెడు నీళ్ళు
ఖతమవుతున్నాయి
నీళ్ళదాత సుఖీభవ సుఖీభవా అని
లేచొచ్చిన ప్రాణం దీవిస్తున్నది

అటుపక్క
ఎర్రగా కోసి పెట్టిన పుచ్చకాయ ముక్కలు
ఇటుపక్క ఐస్క్రీమ్ బండి
మరుగు మందు ఏదో పెట్టినట్టు

వశీకరణ మంత్రం చదువుతున్నట్టు
మనసు లొట్టలేసుకుంటూ
నాలుక చప్పరిస్తూ అటూ ఇటూ
పరుగెడుతున్నది

గోలిసోడా
నిమ్మ, చెరుకు, పండ్ల రసాలు
రా..రా... అంటుంటే
జేబు ఖాళీ అయ్యి
ఈ జన్మకు ఇది చాలు అనిపిస్తున్నది

గెలలు గెలలుగా కొబ్బరి బోండాలు
దారి పొడవునా దర్శనమిస్తుంటే
వాని చేతిలో ఉన్న బోండాలు నరికే కత్తి
అందుకుని
వాని పీక మీద పెట్టి
చెంబెడు ఆకాశగంగ
గట గటా గొంతులో పోసుకోవాలనిపిస్తుంది

చెట్టు మీది ఆకు కదుల్త లేదు
గూడు వొదిలి పిట్ట ఎగుర్త లేదు
పొగలు కక్కుతున్న రోడ్డు మీద
మనిషి జాడ లేదు

వడ్లు చల్లితే పేలాలు అవుతున్నాయి
గుడ్డు కొడితే ఆమ్లెట్టు అవుతున్నది
ఇట్ల కోసి అట్ల ఆరబోసిన గుమ్మడి పచ్చెలు
వొడియాలవుతున్నాయి
పచ్చాపలు
నూనె ఖర్చు లేకుండా ఫ్రై అవుతున్నాయి

గడప దాటితే
పెంక మీది రొట్టెలా వొళ్ళు మాడిపోతున్నది
మీసం తిప్పే మొనగాడు కూడా
నీడకు పరుగెడుతున్నడు

పాపం
పొద్దస్తమానం పూలో పండ్లో నమ్ముకున్న
బ్రతుకు
బండలు పగిలేలా కురుస్తున్న ఎండకు
ఎట్లా తలాడిస్తున్నదో.

**- గజ్జెల రామకృష్ణ**

# సామాన్యుని వెతలు తీరేది ఎప్పటికి?



స్వల్ప దూర ప్రయాణాలకు తప్పనిసరిగా సాధారణ టికెట్స్, దూర ప్రాంత ప్రయాణాలకు సాధారణ లేదా ముందస్తు రిజర్వేషన్ ద్వారా టికెట్లను పొందాలి. సాధారణ ప్రయాణికిని బాధలు వర్ణనాతీతం. లోతుగా విశ్లేషించడానికి ప్రయాణంలో టికెట్ బుకింగ్ నుండి గమ్యం చేరే వరకు సామా న్యుడు అనుభవిస్తున్న వెతలను చూద్దాం. టికెట్ అనేది స్టేషన్ కౌంటర్ లేదా ఆన్‌లైన్‌లో తీసుకోవచ్చు. ఇక్కడి నుండే బాధలు మొదలవుతాయి. కౌంటర్ దగ్గర చేంతా డంత లైన్ ఉంటుంది. జనాలను కంట్రోల్ చేసేందుకు రైల్వే పోలీసులు ఉండరు. మరి స్త్రీల పరిస్థితి చెప్పనలవి కాదు. స్టేషన్లలో అద్భుతమైన సౌకర్యాలను చదవడానికి బాగుంటాయి. ఉన్నోడు గొంతు తడుపుకోడానికి బాటిల్ నీరు కొనుక్కుం టాడు. సామాన్యునికి తాగునీరు నల్లాలుంటాయి. మంచిదే ! కానీ వచ్చే నీరు మంచిదో? కాదో? తాగినవారికి బాగా తెలు స్తుంది. పొట్ట నింపుకోడానికి ఏది కొందామన్నా స్పెషల్ ధరలు. ప్లాట్‌ఫామ్ మీద కొన్నిసార్లు పులిసిపోయిన, పాడైపోయిన ఆహా రం అమ్ముతారు. ధరలు మాత్రం అడక్కండి. ఎప్పటి కప్పుడు ధరలు ఫ్రెష్‌గా ఉంటాయి. మూత్రానికి వెళ్ళాలన్నా ' పే అండ్ యూజ్' అనే బోర్డులు కనిపిస్తాయి. దీనర్థం తెలియని సాధారణ ప్రయాణికునికి అక్కడికి వెళ్ళేవరకూ వరకూ తెలియదు. దీనికి కూడా రుసుము చెల్లించాలా? అని! ఉచిత మూత్రశాలల గురించి చెప్పనవసరం లేదు! చెప్పనలవి కాదు! అందుకే చాలా మంది బహిరంగ మల మూత్ర విసర్జన చేస్తారు. కొన్ని స్టేషన్లలో రైలు బండి వచ్చే ముందు మాత్రమే అనౌన్స్ చేస్తారు. బోగీ సంఖ్యని ప్రదర్శించే బోర్డు ఉండదు. బోగీ ఎక్కడ ఆగుతుందో తెలియదు. జనరల్ బోగీ కోసం సామాన్యుడు పరుగులు పెట్టాల్సిందే. తప్పదు ! ఎందుకంటే సామాన్యుడు పేదవాడు కదా ! ఇటువంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు ప్రమాదా లు జరుగుతున్నాయి. ఇలా బండి తప్పిపోయిన వారెందరో? ఈ పరుగులో ఒక్కోసారి చచ్చినోళ్ళు కూడా ఉంటారు. సాధారణ ప్రయాణీకుడు జనరల్ బోగీలోనే వెళ్ళే స్థోమత ఉంటుంది. ప్రతీ స్టేషన్లో పరిమితికి మించి సాదారణ టికెట్స్ ఇస్తారు. ఒక్కో బండిలో గరిష్టంగా జనరల్ పెట్టెలు నాలుగు ఉంటాయి. మరి ఈ నాలుగు బోగీలు అందరికీ సరిపోతాయా? ఇక బోగీలోని అవస్థలను చూద్దాం.

భారత దేశంలో జనాభా పెరిగింది కదా అనే విషయం స్పష్టంగా కనిపించేటట్టు జనాలు కిక్కిరిసి ఉంటారు. ఎంత మంది వచ్చినా ఇంకా ఖాళీ ఉండడానికి.పురాణాలలో ఉండే పుష్పక విమానం కాదు కదా! లోపల సౌకర్యాలు గురించి ప్రస్తావించాలంటే ఈ పేపరు చాలదు. కాలుకదప వీలుకాదు. చంటి పిల్లలు, వృద్ధులు, మహిళల వెతలు చెప్పలేం. రాత్రి వేళైతే ప్రయాణీకుల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. కనీసం మరుగుదొడ్డికి వెళ్లాలంటే వీలవదు. అక్కడ కూడా జనాలే. బాత్రూంలో నీరు కొంత సమయం వరకే వస్తుంది. తరువాత షరామామూలే. ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే.

ఇక ముందస్తు (రిజర్వేషన్) టికెట్స్ గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా స్టేషన్ కౌంటర్ దగ్గర బుక్ చేసుకునే వీలుంటుం



ది. ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకునే సామర్థ్యం ఎంత మంది సామాన్యులకు ఉంటుంది. పోనీ ఇంటర్నెట్ సెంటర్ వాడిని ఆశ్రయిస్తే మన పేరిట ముందుగా 'ఐడి'ని సృష్టించాలి. దీని కోసం ప్రయాణికునికి ఫోన్, ధర చెల్లించడానికి ఎటిఎం కార్డ్ ఉండాలి. ఇవి ఎంతమందికి ఉంటాయి. ఎంతమంది ప్రయాణీకులు అరవై రోజుల ముందే ప్రయాణానికి ప్రణాళిక చేయగలరు. అవసరాలు ముందే తెలియవు కదా. ఎందుకోగానీ ఈ మధ్యన ఇలా టికెట్స్ ఓపెన్ అవ్వంగానే బుక్ అయిపోతున్నాయి. రెండు నెలల ముందే రైల్వే శాఖ దగ్గర పెద్ద మొత్తంలో టికెట్ అమౌంట్ నిలువ చేయడం వలన వారికి వడ్డీ బాగానే వస్తుంది. కానీ సామాన్యులు అంత పెద్ద మొత్తంలో ముందుగానే మదుపు పెట్టాలంటే కష్టం. అప్పులు చేయక తప్పదు. ఒక్కోసారి కాన్సిల్ చేయాలంటే కాన్సిలేషన్ చార్జీలు ఎక్కువే. అంత చార్జీలు అవసరమా? ఈ టికెట్ను వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ఎలానూ కేటాయిస్తారు. మరి ఎందుకు రద్దు చార్జీలు వసూలు చేయాలి. ఒక వేళ ఎవరికీ కేటాయించక పోతే అప్పుడు చార్జీలు వసూలు చేయొచ్చు. అసలు రిజర్వేషన్ ఎందుకు? ఒక ఐదు రోజుల ముందు టికెట్స్ విడుదల చేస్తే పోలా? మరీ రెండు నెలల ముందు అవసరం లేదు.

అన్నీ అవసరాలు అరవై రోజుల ముందు రావు కదా. కొంత మంది అనొచ్చు. తత్కాల్ ఉందిగా అని? సామాన్యునికి అందుబాటు రేట్లలో ఇవి ఉన్నాయా? ఒక రోజు ముందు వారికున్న అన్నీ పనులు అపేసి సరిగ్గా 10 లేదా 11 గంటలకు నెట్ సెంటర్ దగ్గర ఉండగలరా? అసలు తత్కాల్ ఎందుకు ? ఒక బండిలో ఎక్కువ సంఖ్యలో ఎయిర్ కండిషన్ (ఎసి) బోగీలు ఉంటున్నాయి. సెకండ్ క్లాస్ సీట్లు తగ్గుతున్నా యి. పోనీ అక్కడైనా సౌకర్యంగా ఉంటుందా? జనరల్ టికెట్ తీసుకొని రిజర్వ్‌డ్ బోగీలు ఎక్కేస్తున్నారు. మరి వీళ్ళని టికెట్ కలెక్టర్ చూడడం లేదా? చూసి ఊరు కుంటున్నారా! లేదా ఇంకేమైనాతెలియని లాజిక్‌ఉందా? ఇవన్నీ బహిరంగ రహస్యాలే. బోగీల్లో ఆహార పదార్థాలు రేటు ఎక్కువ, నాణ్యత మాత్రం తక్కువ. ఎసి బోగీల్లో రగ్గులు, బ్లాంకెట్లు అడిగితే తప్ప ఇవ్వడం లేదు. ఇచ్చినా సరే వాటి వాసన బాగుండడం లేదు. ఆడుగుదాం అంటే అటెండెంట్ భాష ప్రయాణికులకు రాదు. మన భాష వారికి తెలియదు. ప్రాంతీయ భాషలు వచ్చిన వారు దొరకరా? బోగీల్లోమూత్రశాలలు పరిశుభ్రంగా ఉండవు. ఒక్కోసారి నీరు రాదు. ఎవరికి చెప్పాలి ? 139 నంబర్కి ఫోన్ చేద్దామంటే లైన్ కలవదు. కలిసినా రకరకాల ఆప్షన్స్ అడుగుతుంది. అదీ దాటీ వెళ్తే చివరికి మనకు తెలియని భాషలో అవతలి వారు మాట్లా డుతారు. అందరికీ హిందీ, ఇంగ్లీష్ రాదు కదా ! ఆన్‌లైన్లో 'రైల్ మదాద్' ద్వారా ఫిర్యాదు చేయాలని ఎంతమందికి తెలుసు ?

రద్దీ సమయాలలో స్పెషల్స్ వేస్తున్నారు. మంచిదే! కానీ సరైన ప్రచారం లేక, ఆ విషయం చాలా మందికి తెలియక ఖాళీగా వెళ్లిపోతున్నాయి. అంతే కాదు స్పెషల్ బండిలో టికెట్ ధర సాధారణ బండి కంటే కొంచెం ఎక్కువే మరి.అవునులే. ఆమాత్రం ఉండకపోతే ఎలా?స్పెషల్ కదా!. పెద్ద పెద్ద రైల్వే స్టేషన్లలో ఒకే దగ్గర అన్ని ప్లాట్‌ఫామ్స్ లేకుండా, వేర్వేరు దిక్కులకు వెళ్ళే ట్రైన్స్ అన్నింటికీ వేర్వేరు ప్లాట్‌ఫామ్స్ నిర్మించాలి. శాఖాపరమైన సలహాలు తీసుకొని ముందుకు పోవాలి.

**- జనక మోహన రావు దుంగ**
8247045230

# సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ గని తొలిమెట్టు

- ప్రజా పాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణి విస్తరణ
- ఒడిశా లో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం
- 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం
- ఒడిశా లో నైనీ గనిని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్కమల్లు



మంచిర్యాల, ఏప్రిల్16( మనం న్యూస్)ః సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. బుధవారం ఆయన మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం .మాట్లాడుతూ, ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థకే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భ మన్నారు.ఈ బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి కేటాయించి తొమ్మిది ఏళ్ళుఅయినప్పటి కీ వివిధ రకాల అనుమతులు అందడంలోజాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులకు సానుకూలత సాధించామన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లే ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియ జేస్తుందని తెలిపారు .

నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణ లో ఒక తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు.ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోనుందన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్థీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు.

అంగూల్ అభివృద్ధి కి పూర్తి కృషి...

గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు.అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్నికూడా నైనీకి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరించాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయం గా నిర్వహించాలని కోరారు.తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి తరఫున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహదపడు తుందని అన్నారు నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియజేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా, నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల ఎంపిణీ



మంచిర్యాల, ఏప్రిల్16 (మనం న్యూస్)ః మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపంపిణీ చేశారు. మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 253 మంది లబ్దిదారులకు 2,54,04,435 రూపాయల చెక్కులను అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 345 మంది లబ్దిదారులకు 1,17,22,500 రూపాయల చెక్కులను మంచిర్యాల ఎమ్మెల్యే అందజేశారు .ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలని మంచిర్యాలలో పాదయాత్ర




మంచిర్యాల, ఏప్రిల్16( మనం న్యూస్)ః దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి.చౌరస్తా నుంచి హాజీపూర్ మండల కేంద్రం వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జన గణన పట్టికలో 34 కాలమ్స్ ఉన్నాయని, కులగనణ చేరిస్తే అదనంగా ఒక కాలం మాత్రమే చేరుతుందని, దీనికి రూపాయి కూడా ఖర్చు కాదన్నారు .ఒక కాలం చేర్చడానికి వెనుకాడుతున్న కేంద్రపాలకులు ఈ దేశంలో ఉన్న 85 కోట్ల మంది బీసీలను ఎలా అభివృద్ధి చేస్తారని అడుగుతున్నామని, జనగణలో కులగనన భాగం చేస్తే విద్యా ఉద్యోగాలతో పాటు ప్రస్తుతం స్థానిక సంస్థలలో కొనసాగుతున్న రిజర్వేషన్ పెంచాల్సి వస్తదని కేంద్ర పాలకులు భావిస్తున్నారన్నారు . అలాగే చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి వస్తుందని కేంద్ర పాలకులు భావిస్తున్నారన్నారు . అలాగే బీసీ కుల గణన అనుకూలంగా దేశంలో గుర్తింపు పొందిన 27 రాజకీయ పార్టీలు అనుకూలంగా ఉన్నాయని, పది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ కుల గణన చేపట్టకపోవడం అంటే ఇది బీసీల పట్ల వివక్షగా మాత్రమే నని , పది సంవత్సరాల క్రితమే మేము అధికారంలోకి వస్తే కులగనణ చేస్తామని చెప్పిన బిజెపి మోసం చేసిందన్నారు . కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పార్లమెంట్ సాక్షిగా బిసి కులగణనకు శ్రీకారం చుడతామని చెప్పి మోసం చేసిన ఘనత బిజెపికి దక్కిందని, ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్,బీసీల ఉద్యమ ఆకాంక్ష బీసీలకు రావాల్సినటువంటి ప్రజాస్వామ్యవాట ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు . లేని పక్షంలో ఈ అంశాన్ని తీసుకెళ్లి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబెట్టక తప్పదన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, డాక్టర్ రఘునందన్, నాయకులు శాఖ పురి భీమ్ సేన్, శ్రీపతి రాములు,పెండ్లి రాములు, ఆరెందుల రాజేశం, అంకం సతీష్ , పంపరి వేణుగోపాల్, బండా సతీష్ అందె సంతోష్, చెలిమెల అంజన్న, భీమ్ రావు, సూర్ల శంకర్, ఎల్లాపుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు మద్దతు ధర



- రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శం
- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, ఏప్రిల్ 16 (మనం న్యూస్)ః ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం ఎండపల్లి మండల కేంద్రంలో సహకార సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, రైతు సంక్షేమంలో ప్రభుత్వం రాజీ పడబోదని, సన్న ధాన్యానికి ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుందని, ఇప్పటికే రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా నిలిచిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, నాయకులు మెరుగు మురళి గౌడ్,అందుర్తి గంగాధర్, మంతెన లక్ష్మణ్, పూదరి రమేష్, గెల్లు శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- 90 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే
- సన్నవడ్లకు రూ. 500 బోనస్ ను చెల్లిస్తున్న ప్రభుత్వం.
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, ఏప్రిల్ 16, (మనం న్యూస్)ః ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకు వచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలంలోని గట్టుబూత్కూర్, ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి, గర్షకుర్తి, రంగరావుపల్లి, ఉప్పర మల్యాల, వెంకంపల్లి, మల్లాపూర్, మధురానగర్, గంగాధర మార్కెట్, నారాయణపూర్, లక్ష్మీదేవి పల్లి, బూరుగుపల్లి గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసంగి సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగానే ప్రణాళికతో సాగు నీటిని విడుదల చేసి గుంట భూమి కూడా ఎండిపోకుండా సాగునీరు అందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని, ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తిందని, భూమికి బరువైనన్ని వడ్లు వచ్చాయని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, ప్రభుత్వ కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, దోమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, కంకణాల రాజ గోపాల్ రెడ్డి, కర్ర బాపు రెడ్డి, తోట సంధ్య, రేండ్ల శ్రీనివాస్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్

- ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ




మంచిర్యాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్)ః నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్., సూచించారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్ సిబ్బంది తో పాటు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమీషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్ , మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్,సైకియాట్రిస్ట్ ల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షూగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలిపారు .సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు, పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ, . ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహరపు అలవాట్లలో మార్పు అవరసమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించ గలమన్నారు . సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు ఎసిపిలు, ఆర్.ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషన రేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐ, ఇతర పోలీస్ సిబ్బంది, రెనీ హాస్పిటల్ - కరీంనగర్ డాక్టర్ రవి కుమార్ - సి.టి.వి.ఎస్ . సర్జన్, డాక్టర్ లతీష్ రెడ్డి - క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె. సునీల్ కుమార్ - సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిస సిటేషన్ సీసీపీర్, కేర్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ - కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ - న్యూరాలజిస్ట్సి, డాక్టర్ మధు - ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ - జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా - గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ - సిపిఆర్ స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ - ఎచ్ ఓ డి , కేర్ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ - గోదావరిఖని డాక్టర్ శ్రీకాంత్ - డెంటల్ స్పెషలిస్ట్, మాక్స్ విజన్ - వరంగల్ డాక్టర్ నవీన్ - ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులు, గర్బిణీలకు సేవలు అందించడంలో ముందుండాలి



- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

మంచిర్యాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్)ః హెల్ప్ డెస్క్ కేటాయించిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులు, గర్భవతులకు వారి సేవలు అందించడంలో ముందుండాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు .హై రిస్క్ గర్భవతుల పూర్తి వివరములను నమోదు చేసుకుని , వైద్యులకు చేరవేయాలని ఆదేశించారు . మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి వైద్య సిబ్బందికి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు . ఓపీ సమయంలో గానీ, ఇతర సమయంలో గానీ, వచ్చిన వారితో స్నేహపూర్వకంగా ఉంటూ అడ్మిషన్ చేయించాలన్నారు అదేవిధంగా, వారికి సంబంధించిన పరీక్షలు స్కానింగ్ మొదలైన వాటిని ఏ రూముల అందుబాటులో ఉంటాయో తెలియజేయాలని కోరారు. మాతా శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారులు , ఇంకా ఏ పై అధికారులు వచ్చినా వారికి వివరాలను అందజేస్తూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అందిస్తున్న సేవలను తెలియజేయాలన్నారు .ఈ ఆకస్మిక సందర్శనలో భాగంగా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రసవాలు, సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ల పైన నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్ష చేశారు . సీసీ కెమెరాలు 47 అందుబాటులో ఉంచాలని, ప్రసవాలకు వచ్చే గర్భవతులు ఇతరులతో సమన్వయంగా ఉండాలన్నారు . రోగులకు అందిస్తున్న వైద్య సేవల పైన సంతప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రియదర్శిని, నర్సింగ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ,వెంకట సాయి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అద్వైత విద్యార్థి ప్రతిభ



కరీంనగర్ టౌన్,ఏప్రిల్16 (మనంన్యూస్) అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన 2వ తరగతి విద్యార్థి ఎన్. హిమానిష్, గోవాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కేడెట్ కాటా విభాగంలో గోల్డ్ మెడల్ ,బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నాడు .పాఠశాల ఎండి అనుదీప్ సౌగాని హిమాన్ష్ విధ్యార్థిని అభినందించారు. హిమానిష్ విజయానికి మార్గదర్శకులుగా నిలిచిన శిక్షకులుప్రసన్న ,అతని తల్లిదండ్రుల సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రిన్సిపాల్ మధురి స్వేత హిమానిష్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ ఘనత అద్వైత పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై చూపించే నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు.

## బాలికల వసతి గృహం సందర్శన

కరీంనగర్,ఏప్రిల్16( మనంన్యూస్) హుజురాబాద్ కేసి క్యాంపు వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం సందర్శించారు. ఇక్కడ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు ఎస్.ఏ -2 హిందీ పరీక్ష రాస్తుండడంతో కల్పించిన ఏర్పాట్లపై ఉపాధ్యాయులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లోని గదులను, డైనింగ్ హాల్, కిచెన్ సందర్శించారు. వంట పాత్రలు బాగా శుభ్రం చేయాలని, నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయురాలు టి.శారద ఉన్నారు.

మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన

హుజరాబాద్ కెసి క్యాంప్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రిడ్, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇంట్రా, డివిజన్, గ్రిడ్ కార్యాలయ గదులను, ఇక్కడ ఏర్పాటుచేసిన ల్యాబ్ ను పరిశీలించారు. కార్యాలయ పరిధిలోని సిబ్బంది వివరాలను, ఫీల్ సిబ్బంది విధులను అడిగి



తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీరి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్, డివిజనల్ ఇంజనీరింగ్ నసీమొద్దీన్ ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయం సందర్శన

హుజూరాబాద్ పురపాలక సంఘం కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. రిసోర్స్ పర్సన్లు పొడి చెత్త సేకరిస్తుండగా డి ఆర్ సి ( డ్రై రిసోర్స్ సెంటర్ లకు) తరలిస్తున్న విధానాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కలెక్టర్ కు వివరించారు. ఆర్పిఓ రమేష్, రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పిస్తే కేసులా..?

- గాంధీ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలు
- దేశాన్ని దోచుకున్న నీరవ్ మోదీ పై చర్యలేవి..?
- కాంగ్రెస్ బలపడితే ఈడీ కేసులా
- సోనియా, రాహుల్ గాంధీలకు హుస్నాబాద్ కాంగ్రెస్ అండ
- రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**హుస్నాబాద్,ఏప్రిల్ 16,(మనం న్యూస్):** దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ కుటుంబం పై బీజేపీ సర్కార్ కక్ష్య సాధింపు చర్యలు చేపడుతుందని రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పై ఈడీ చార్జీ షీట్‌లకు నిరసనగా బీజేపీకి వ్యతిరేకంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్నా చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూడలేక బీజేపీ ఈడీ కేసులు, చార్జీ షీట్‌ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నేషనల్ హెరాల్డ్ దినపత్రిక దేశ స్వాతంత్ర్యం కోసం పని చేసిందని గుర్తు చేసారు. దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలనుకుంటే ఎంతో మందిని సీఎంలు, కేంద్ర మంత్రులుగా చేసిందని వాళ్లు అవినీతికి పాల్పడకపోయేదా అంటూ ప్రశ్నించారు. 85 ఏండ్లు ఉన్న సోనియా గాంధీని కూడా విచారణ పేరుతో ఇబ్బంది పెడుతూ రాక్షసత్వంతో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. తనేషాహి నై చెలెగి నరేంద్ర మోడీ తనేషాహి అని దేశం మొత్తం గాంధీ కుటుంబానికి సానుభూతి తెలుపుతుందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్‌లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో బీజేపీ ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరచడానికి వేధింపులకు




గురి చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడితే జైల్లో పెట్టండి కానీ కాంగ్రెస్ బలపడుతుందన్నప్పుడల్లా ఇలా ఈడీ కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో అనేక మంది నీరవ్ మోదీలు దేశాన్ని దోచుకుంటే చర్యలు మాత్రం తీసుకోరు అన్నారు. దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్.ఐ.సి., ఎయిర్‌పోర్టులు, రైల్వేల ఆర్థిక సంస్థలన్ని అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ వేధింపులను ఖండిస్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అధైర్యపడవద్దని వారికి మేము అండగా ఉంటామన్నారు. ఈడీ సంస్థలను బీజేపీ సర్కార్ ప్రతిపక్షాలను వేధింపులకు కక్ష సాధింపులకే వాడుకుంటుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, నాయకులు డా.అక్కు శ్రీనివాస్, వెన్న రాజు, కోమటి స్వర్ణలత, కోమటి సత్యనారాయణ, భూక్య సరోజన, బోనగిరి రజిత, సనత్ రెడ్డి, రాకేష్, మమత, కుమారస్వామి, బూరుగు కిష్టస్వామి, వల్లపు రాజు, పున్న సది, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# జీవనోపాధికి ప్రోత్సాహం




- చౌడారంలో వాటర్ షెడ్ యాత్ర
- డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య

**చిన్నకోడూరు, ఏప్రిల్ 16, మనం న్యూస్:** చేతి వృత్తుల వారిని ప్రోత్సాహించడంతో పాటు పేదలకు జీవనోపాధి కల్పించి వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చడమే వాటర్ షెడ్ పథకం లక్ష్యమని డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చౌడారంలో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించారు. అలాగే జీవనోపాధుల కింద నెలకొల్పిన పలు యూనిట్లను ప్రదర్శించారు. అంతకుముందు గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు పండ్ల తోటల పెంపకంకు సబ్సిడీ ఇస్తుందాని, నేల, నీరు, వృక్ష సంపదను వినియోగించుకోవాలన్నారు. వర్షపు నీరు వృధాకాకుండా ఈ పథకం ద్వారా కందకాలు, రాతికట్టడాలు, చెక్ డ్యాములు నిర్మించుకోవచ్చన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. వృథా నీటిని భూమిలో ఇంకేందుకు ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. నాలుగు రెవెన్యూ గ్రామాల్లో 311 మందికి రూ.1.54 కోట్ల రుణాలు వీఓల ద్వారా మహిళ జీవనోపాధికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, అడిషనల్ పీడీ బాలకిషన్, డీపీఎం కరుణాకర్, ఏడీపీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ జనార్దన్, వాటర్ షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్ నూరొద్దిన్, ఎంపీఓ సోమిరెడ్డి, ఏపీఓ స్రవంతి, ఏపీఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు రాజకీయాలు ముడిపెట్టడం సరి కాదు



- రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దౌల్తాబాద్, ఏప్రిల్ 16, మనం న్యూస్:** దౌల్తాబాద్ మండలం ముబ్రస్ పూర్ గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ర్యాలీ అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే క్రమంలో అంబేద్కర్ కు పూలమాలలు వేసే సందర్భంలో ఎమ్మెల్యే చేతిలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ జెండాను విగ్రహం కింద ఉన్న దళిత వ్యక్తికి అందుకోమని చెప్పి కిందికి ఇవ్వడంతో ఆ వ్యక్తి పట్టుకోనందున ఆ సందర్భాన్ని ఉద్దేశించి పలు రాజకీయ పార్టీలు, పార్టీల నాయకులు రాజకీయాలకు ముడిపెట్టడం సరి కాదనీ,

జెండా కిందకు అందజేసే క్రమంలో ప్రత్యక్ష సాక్షిగా రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ చైర్మన్ .బక్కి వెంకటయ్య దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ ఉన్నామని తెలిపారు. ఎంఎల్ఏ జండా ను పడేస్తే మేం అక్కడే ఖండించే వారిమని, రాజకీయాల పరంగా ఏ విమర్శలు ఉన్నా ఎక్కడిది అక్కడనే ఉంచుకోవాలని తెలియజేశారు.

# ప్రతి పేదవాడు సన్న బియ్యంతో కడుపు నింపుకోవాలి

- ప్రతి పేదవాడు సన్న బియ్యంతో కడుపు నింపుకోవాలి
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం
- డబ్బులతో గెలిచిన ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కూలగొడతాననడం సిగ్గు చేటు
- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట, ఏప్రిల్ 16, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్న బియ్యం తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తొగుట మండల కేంద్రంలోని రేషన్ కార్డు లాబ్ధిదారుని కుటుంబ సభ్యులతో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ శ్రేణులతో కలిసి సన్న బియ్యం తో వండిన భోజనం చేశారు. నిరుపేదలకు సన్నబియ్యం, సబ్సిడీ కింద రూ. 500 లకే సిలిండర్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహాలక్ష్మి పథకం పై రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణం వంటి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన పథకాల గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేశామని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బడుగు బలహీనవర్గాలకు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ఎప్పటికైనా కాంగ్రెస్ తోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని, ఆయనకు ప్రజలెప్పుడూ తోడు ఉంటారాన్నారు. డబ్బులతో గెలిచిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నేటి ప్రజా ప్రభుత్వాన్ని పడగొడతాననడం చాలా సిగ్గుచేటని, నిరుపేదల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోనీ అపోహాలు సృష్టించడం సరికాదన్నారు. ప్రభుత్వం అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తక్షణమే దుబ్బాక ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబానికి చెందిన మహిళ మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలను చూసాను కానీ నేటి ప్రజా ప్రభుత్వం మా పేదవారి గురించి ఆలోచించి సన్న బియ్యం పథకం తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీలు గాంధారి లత నరేందర్ రెడ్డి, గంట రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు పాగాల కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, సిద్ది శ్రీనాకర్ రెడ్డి, పంది రాజు, ఓలపు నారాయణ, దేవునూరి పోచయ్య,ఎన్నం భూపాల్ రెడ్డి, బషీర్, జీడిపల్లి స్వామి, అన్సర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ప్రశాంత్ సాజిద్ పాల్గొన్నారు.

# ఉద్యోగ రీత్యా పదవీ విరమణ సహజం

- విద్యాభివృద్ధిలో సురేందర్ గౌడ్ సేవలు అభినందనీయం
- ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మిరుదొడ్డి, ఏప్రిల్ 16, మనం న్యూస్:** ఉద్యోగరీత్యా పదవీ విరమణ తప్పనిసరి అని ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో రిటైర్మెంట్ అనేది సహజ భాగమే అన్నారు. మోతె గ్రామ విద్యార్థులకు పదవీ విరమణ పొందుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేందర్ గౌడ్ చేసిన సేవలు, చిన్నారులకు నేర్పిన విద్యాబుద్ధులు మరువలేనివన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, ఎంఈఓ అంజయ్య, దుబ్బాక ఎంఈఓ ప్రభుదాస్, గ్రామస్తులు రాజేశ్వర్, రంజిత్, చంద్రం, రమేష్ , నర్సాగౌడ్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులకు పాల్పడుతున్న కేంద్రం



- దేశ సేవకు అంకితమైన కుటుంబాన్ని వేధించడం సరికాదు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 16, మనం న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం అధికార అహంకారంతో కక్ష సాధింపులకు పాల్పడుతుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, బొమ్మల యాదగిరి అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ చార్జిషీటు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోదీ, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ప్రాణాలు సైతం అర్పిస్తూ దేశ సేవకే అంకితమైన గాంధీ కుటుంబాన్ని ప్రధాని మోదీ మానసికంగా వేధిస్తున్నారన్నారు. అధికార దుర్వినియోగం చేస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. ఎలాంటి తప్పు చేయకున్నా మోదీ ప్రభుత్వం కావాలనే సోనియాగాంధీ, రాహుల్‌పై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వారు స్వచ్ఛందంగా బయటకు వస్తారన్నారు. వారిపై ఈడీ పెట్టిన కేసులు ఎత్తివేసే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గ్యాదరి మధు, దాస అంజయ్య, కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం, రియాజుద్దీన్, మార్క సతీష్ గౌడ్, మాజీ ఎంపిటిసి పుల్లూరు సంతోషి, రషద్, గయజుద్దీన్, వాహబ్, అనిల్, కవిత, మున్న, హర్షద్, అజ్మత్, రేణుక పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు



**తొగుట, ఏప్రిల్ 16, మనం న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం ఖాయమని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తొగుట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు కాటకాలు ఏర్పడ్డాయని, రియల్ ఎస్టేట్, పారిశ్రామిక రంగం అధోగతి పాలయిందన్నారు. ఎక్కడికి పోయినా కేసీఆర్ హయాంలో సంతోషంగా ఉన్నామని, ఈ ప్రభుత్వం పడిపోవాలని కోరుకుంటున్నారని, అవసరం అయితే సహకారం అందిస్తామని పారిశ్రామిక వేత్తలు, రియల్టర్లు అంటున్నారని మాత్రమే ఎమ్మెల్యే మాట్లాడటం జరిగిందని, దానికి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తామని మాట్లాడినట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయడం లేదన్నారు. ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడటం దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నైజమన్నారు. దుబ్బాకకు స్కిల్ యూనివర్సిటీ, సమీకృత హాస్టల్ కు సీఎం మంజూరు ఇచ్చినందుకు నిజాయితీగా ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వానికి డోఖా లేదని మాట్లాడే కాంగ్రెస్ నాయకులు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎందుకు గుంజుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు కంది రాంరెడ్డి, బిక్కునూరి శ్రీశైలం, నందారం నరేందర్ గౌడ్, మంగ నర్సింలు, చెరుకు లక్ష్మా రెడ్డి, సిలివేరు శ్రీనివాస్ గౌడ్, బోయిని శ్రీనివాస్, నీల రాజయ్య, పబ్బతి వెంకట్ రెడ్డి, కొల కనకయ్య, అనిల్, మంగ యాదగిరి, ఐలయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కోల శ్రీనివాస్ గౌడ్, సంతోష్, చెన్నారెడ్డి, ఆంజనేయులు, స్వామి, శ్రీనివాస్, బాలు, పిట్ల వెంకటయ్య, చిక్కుడు రమేష్, మధుసూదన్ రెడ్డి, కొమ్ము రాజశేఖర్, పర్శరాములు, గణేష్, అజాం, రాంబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి

**తొగుట, ఏప్రిల్ 16, మనం న్యూస్:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి సూచించారు. తొగుట మండలం ఘనపురం గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లోనే దాన్యం విక్రయించుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కుంబాల శ్రీనివాస్ తో కలిసి ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో రైతులందరూ సన్న వడ్లు సాగు చేయాలని, సన్నాలకు ప్రభుత్వం క్వింటాల్ 500 బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాధవి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లు, మ్యాదరి స్వామి, సిఎలు రాజశేఖర్, మమత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, కనకారెడ్డి, రాజయ్య, పాచయ్య, సుమన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కనీస సామర్థ్యాల పెంపుకు ఏఐ ఆధారిత బోధన దోహదం

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**చిన్నకోడూరు, ఏప్రిల్ 16, మన్ న్యూస్:** విద్యలో వెనుకబడిన విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాల స్థాయి పెంపుకు ఏఐ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ బోధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలంలోని రామంచ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ లో విద్యార్థులు చేస్తున్న ఏఐ టూల్స్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలపై అసెస్మెంట్లు ప్రాక్టీసులను చేయించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచి కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. బోధన సైతం సులభతరం అవుతుందని, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారానికి రెండు రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో నెట్ వర్క్ సమస్య లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. యు డైస్ క్రాస్ చెక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనంతోపాటు ఆవరణలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్తు యాదవరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ, అబ్దుల్లా షరీఫ్ ఉపాధ్యాయులు భాస్కర్, వై.వి.సురేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



- సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**గజ్వేల్, ఏప్రిల్ 16, మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు సూచించారు. గజ్వేల్ మండల పరిధిలోని గిరిపల్లీ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మంజురైన ఇళ్ళ సంఖ్య , పనుల పురోగతిని పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గ్రామంలో త్వరగా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలనీ, ఇంటిని 400-600 స్క్వేర్ ఫీట్లలో నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇసుక విషయమై లబ్దిదారులు అడగగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను అందించాలని గజ్వేల్ ఆర్.డి.ఓ. చంద్రకళకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గజ్వేల్ డివిజన్ ఆర్. డీ .ఓ. చంద్రకళ, ఎంపీ.డి.ఓ. ప్రవీణ్, పంచాయత్ రాజ్ డి.ఈ., ఏ.ఈలు, మండల పంచాయతీ అధికారి దయాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు అజారుద్దీన్, మీస్కిన్, అన్నపూర్ణ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

- ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్ హక్కులుగా ఉండాలి
- సీపీఐ(ఎం) 24వ మహాసభల తీర్మానాలపై పోరాటంతోనే శ్రీకాంత్ కు నివాళి
- ప్రతి దేశంపైనా ట్రంప్ నిర్ణయాల ప్రభావం... స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు
- యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఎర్రజెండాను కాపాడిన ధీరుడు శ్రీకాంత్ : కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని
- బలమైన ఉద్యమాల నిర్వహణే కర్తవ్యం: రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ఖమ్మం, ఏప్రిల్ 16(మనం బ్యూరో):** ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్ధమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి... ఆయన కోలుకున్నారని, కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకోని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.




### లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె

నాలుగు లేబర్ కోడ్ లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమారుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.

### ప్రజా హక్కుల రక్షణకు ఉద్యమించాలి...

ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) అలిండియా 24వ మహాసభలు ఈ మేరకు తీర్మానం చేశాయన్నారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికీ ఉపాధి, విద్యా, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. ఈ హక్కుల సాధనకు కమ్యూనిస్టులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు పోవడమే శ్రీకాంత్ కు నిజమైన నివాళి అన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ తరపున శ్రీకాంత్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

### కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్చిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

### అసమానతలపై ఉద్యమాలు: జాన్ వెస్లీ

దోపిడీ, అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, సగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, భూక్యా వీరభద్రం, బండి పద్మ. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య, కుమారులు రంజిత్. శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు యర్రా రమేష్, యర్రా గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్ లో ఎన్ కౌంటర్

- రివార్డు కలిగిన మావోయిస్టుల హతం







**చర్ల, ఏప్రెల్ 16 (మనం న్యూస్):** ఛత్తీస్గఢ్లో తుపాకుల మోత కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన ఎదురు కాల్పులలో ఇద్దరు మావోయిస్టు నేతలు మృతిచెందారు. కొండగావ్ - నారాయణ్ పూర్ జిల్లాల సరిహద్దులోని కిలాం - బార్గం అటవీప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డి ఆర్ జి, బస్తర్ ఫైటర్స్ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురు పడటంతో ఇరు వర్గాల నడుమ భారీగా ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పులలో మావోయిస్టు పార్టీ తూర్పు బస్తర్ డివిజన్ కు చెందిన 8 లక్షల రివార్డు కలిగిన డివిసిఎం హల్దార్, ఐదు లక్షల రివార్డు కలిగిన ఏసిఎం రామే మృతిచెందారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఏకే 47, ఇతర ఆయుదాలు, పేలుడు పదార్థాలు, ఇతర సామగ్రి భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నాయి.

## భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 16(మనం న్యూస్):** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో₹ ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలో₹ ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం



2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో₹ ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మా తలరాత మారుతుందా...?

- బదిలీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
- జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ ల విన్నపం

**నిజామాబాద్, ఏప్రిల్ 16(మనంప్రతినిధి):** ఇకనైనా నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ తలరాత మారుతుందా...? లేదా అనే ఆలోచనలోనే మిగిలిపోతున్నామని, గత 8 సంవత్సరాలుగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రొహిబిషన్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లకు బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ప్రోషన్, ఉమ్మడి జిల్లాల ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అసోసియేట్ అధ్యక్షుడు బండి నారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అన్ని అర్హతలు ఉండి కూడా పదోన్నతలు పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈరోజు జిల్లా మంత్రికి సమీక్ష సమావేశంలో సిబ్బందితో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు.. అన్ని శాఖలలో పదోన్నతలు పొంది పదవి విరమణ చేపడితే, మా శాఖలో మాత్రం పదోన్నతులు పొందలేక కానిస్టేబుల్ గానే నియమకమై చివరికి కానిస్టేబుల్ గానే పదవి విరమణ పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదనతో జిల్లా ఇన్చార్జ్ మంత్రికి సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఇతర శాఖలోని యూనిఫాంలో మాదిరిగా 24 గంటలు వృత్తికి సేవ చేస్తూ గుడుంబా, నా డ్యూటీ పేడ్ లిక్కర్ తో పాటు వివిధ రకాల మత్తు పదార్థాలను అరికట్టడంలో ఎంతో కష్టపడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ రూపంలో తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ శాఖలోని కిందిస్థాయి సిబ్బంది అయినటువంటి హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ గత 8 సంవత్సరాలుగా బదిలీలు లేక మారుమూల గ్రామాలలో విధులు నిర్వహిస్తూ అక్కడే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదనతో జిల్లా మంత్రికి సూచిస్తూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మా బాధలను గుర్తించి బదిలీల ప్రక్రియ చేపట్టాలని ఆయన



కోరారు. అంతేకాకుండా ఒక్క సంవత్సరం పోస్టింగ్ అయిన చెక్ పోస్ట్ లలో నాన్ పోకల్ పోస్టింగ్లలో పనిచేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా ఉద్యోగులపై జరుగుతున్న ఇబ్బందులను గుర్తించకుండా నిర్లక్ష్యం చేయడంతో మా పిల్లల ఉన్నత విద్య భవిష్యత్తు చాలా హీనంగా మారుతుందని, ఈ బదిలీల ప్రక్రియ చేపడితే మా పిల్లలు ఉన్నత చదువులు చదివించడానికి జిల్లా స్థాయిలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి రెవిన్యూ వచ్చే విధంగా 24 గంటలు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఎలాగైనా నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఉన్న హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబులుల బదిలీలు జరిపి న్యాయపరమైన డిమాండ్కు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని ఎక్సైజ్ శాఖ పక్షన జిల్లా మంత్రికి వినతిపత్రం రూపంలో విన్ను వించుకుంటున్నామని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 16 (మనంప్రతినిధి):** జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్అండ్బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్కోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్సు,



ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకుగాను ప్రమాద దృశ్యాల వీడియోలు మరియు ఫోటోలు ద్వారా ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు పడే వేదనను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. రహదారులు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేసిన పోల్స్ మాదిరిగానే జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతుసంఘం మండల అధ్యక్షుడు రాగం రమేష్



**గార్ల, ఏప్రిల్ 16(మనం న్యూస్):** వడగళ్ళ వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు రాగం రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం రైతు సంఘం మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వడగళ్ళ వర్షాల కారనంగా కల్లాలలో ఉన్న మిర్చి,వరి ధాన్యం మొత్తం తడిచిపోయాయని తడిచిన ధాన్యం, మిర్చిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ధూపాటి జనార్ధన్, భీమ్లు,చౌకాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## టిజి ఇ జెఎసి జిల్లా కార్యదర్శిగా గోపు లక్ష్మీకాంత్

**ఇనుగుర్తి ఏప్రిల్ 16(మనం న్యూస్):** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా గోపు లక్ష్మీ కాంత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు జిల్లా చైర్మన్ వడ్డె బోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కమిటీ లో అన్ని ఉపాధ్యాయ సంఘాలు, గెజిటెడ్,నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్స్,ప్రభుత్వ ఉద్యోగులుంటారు.లక్ష్మీకాంత్ ప్రస్తుతం ఇనుగుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు..తన ఎన్నికకు సహకరించిన టిజి ఇ జెఎసి జిల్లా చైర్మన్ వద్దెబోయిన శ్రీనివాస్,సెక్రటరీ జనరల్ మొహమ్మద్ రఫీ, తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు నాగవేల్లి రంజిత్ కుమార్ , టిఎస్ సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగముని లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా గోపు లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అన్ని తక్షణమే అమలు చేయాలని, ముఖ్యంగా సిపిఎస్ ను రద్దు చేయాలని,పెండింగ్ డిఎ లు ఇవ్వాలని, పిఆర్సి ప్రకటించాలి,ఉద్యోగులకు సంబంధించి గత సంవత్సర కాలం గా పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్లు లు ఇవ్వాలని,అన్ని హాస్పిటల్స్ లో ఇహెచ్ఎస్ అమలు చేయాలని,పెన్షనర్ ల బకాయిలు తక్షణమే ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు ప్రతి నెల 1వ తేదీనే చెల్లించాలని ,ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



## తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు

**మధిర, ఏప్రిల్ 16(మనం న్యూస్):** శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగా దినోత్సవం సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలను స్థానిక అయ్యప్ప స్వామి వారి ఆలయ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని పుతుంబాక కృష్ణ ప్రసాద్ చేతుల మీద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలువాది శ్రీను, గడ్డం శ్రీను, మేడ వెంకటేశ్వరరావు, పాకాల పాటి రోశయ్య చౌదరి, జంగాల గురువులు, బాబలా ,రామవరపు ప్రసాదు, చిలువేరు శాంతయ్య, తదితర కళాకారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

- **నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి**



**మహబూబ్ నగర్ , 16ఏప్రిల్, (మనం బ్యూరో):** హన్వాడ మండలం నాగినోనిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో సౌకర్యాలు పరిశీలించారు.ధాన్యం కొనుగోలు ప్రారంభమైనప్పటికి గన్నీ సంచులు లేక పోవడం గమనించి పౌర సరఫరాల సంస్థ నుండి వెంటనే గన్ని లకు ఇండెంట్ పెట్టి తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గన్ని లు అవసరం మేర సరఫరా చేయాలని పౌర సరఫరాల సంస్థ డి.ఎం.తో మాట్లాడి సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో తేమ కొలిచే యంత్రంతో ధాన్యం తేమ శాతం పరిశీలించారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకంవేసి కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం ను టాగ్ చేసిన మిల్లు కు రవాణా చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం తేమ శాతం పరిశీలించి రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం కు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రంకు తూర్పార పట్టి, ఆర పోసి, తాలు, మట్టి లేని నాణ్యత ప్రమణాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న దున రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం శుభ్రం చేయుటకు ప్యాడీ క్లీనర్, టార్పా లిన్ లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కిష్టా నాయక్,ఎం.పి.డి.ఓ యశోద,డి.పి.ఎం.చెన్నయ్య తదితరులు ఉన్నారు.

**ఈ.జి.ఎస్.పనులు పరిశీలించిన కలెక్టర్..**

గ్రామం లో మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కుంట పూడిక పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో కలెక్టర్ మాట్లాడి పనులు పరిశీలించారు. ఉపాధి కూలీలను ఏ సమయం కు వస్తున్నారు.ఎన్ని గంటలు పని చేస్తున్నారు.కొలతలు ఎలా తీస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.ఉదయం 8 నుండి 11 గంటల వరకు పని చేస్తున్నట్లు తెలిపారు. వేసవి తీవ్రత కారణంగా వడ దెబ్బ తగలకుండా పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పని చేసే చోట ఓ.అర్.ఎస్.పాకెట్ లు సిద్ధంగా ఉంచాలని,ఇంటికి తీసుకు వెళ్ళ వద్దని సూచించారు.ఉపాధి పనులు గరిష్ట వేతనం వచ్చేలా కొలతలు పనులు చేపట్టాలని సూచించారు.కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ యశోద, ఏ.పి.ఎం.తదితరులు ఉన్నారు.

## ఉచిత కోచింగ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి




- **ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 16 (మనం బ్యూరో):** ఉచిత కోచింగ్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో హైదరాబాద్ ఫ్యాకల్టీ తో స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో నిరుద్యోగ యువతకు ఎస్సై , పోలీసు కానిస్టేబుల్, వీఆర్వో, వీఆర్ఏ, టెట్, డిఎస్సీ పోటీ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని అశోక్ నగర్, దిల్సుఖ్నగర్ కోచింగ్ సెంటర్లకు దీటుగా, అనుభవజ్ఞులైన హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత ఉచిత కోచింగ్ ఇప్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు రాబోతున్నాయని వాటి కోసం ఇప్పటినుంచే నిరుద్యోగ యువత కోచింగ్ తీసుకొని సిద్దంగా ఉండాలని ఆయన సూచించారు. కోచింగ్ కు వచ్చే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని , నిపుణులు తయారు చేసిన మంచి స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో శ్రమకోర్చి ఈ ఉచిత కోచింగ్ ను నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఆయన పాడుతున్న తపన చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. అనుభవజ్ఞులైన హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. నిరుద్యోగ యువత ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గుండా మనోహర్, శ్రీనివాస్ యాదవ్, అవేజ్, ఫయాజ్, మోయిజ్, ప్రవీణ్ కుమార్, చర్ల శ్రీనివాసులు, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

## దేశంలోనే మొదటిసారి తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ



- **సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం**
- **ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాం**
- **వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్..**

**సైదాపూర్,ఏప్రిల్16 (మనంన్యూస్)** దేశంలోనే ఎక్కడ లేని విధంగా మొదటిసారి తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లను పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నామని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూసమస్యలను సులభతరం చేసే దిశగా భూ భారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సైదాపూర్ మండలం సోమారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సైదాపూర్ మండల కేంద్రంలోనిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలోమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఒకటో తేదీన పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని ఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు.గతంలో పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు.రైతులకు రుణమాఫీ, గురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.ధాన్యం కొనుగోళ్ళ లో అవకతవకలు జరుగకుండా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. కేంద్రంలో వున్న బీజేపీ ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నామని దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చామని బీసీ కుల గణన చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ,సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధా కర్,విశాల సహకార పరపతి సంఘం మండల అధ్య క్షులు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మహాప్రస్థానానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం

- **వండర్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డ్ ను స్వీకరించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు**
- **హర్షం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు,ప్రజలు**




**మంచిర్యాల, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణం కాలేజీకి వెళ్లే దారిలో గోదావరి ఒడ్డున నిర్మించిన మహాప్రస్థానానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం లభించింది. మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు తాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రత్యేక దృష్టిని పెట్టి , కృషితో, ప్రత్యేక చర్యలు తీసుకొని కేవలం 103 రోజుల వ్యవధిలో ఈ నిర్మాణాన్ని కొనసాగించి పూర్తి చేయించారు. దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో 12 కోట్లతో సోలార్ టెక్ నాలెడ్జ్ ఆధారంగా గ్రీన్ క్రీమటోరియంతో ఈ ప్రస్తానాన్ని పూర్తి చేయించారు. కాగా ఈ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ తీసుకున్న ఏకైక ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు అని చెప్పాలి. మంచిర్యాల పట్టణం మొదటిసారిగా వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు చేసుకోవడం పట్ల ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, జూరీ కోఆర్డినేటర్ దేవేందర్ , కోఆర్డినేటర్లు సుధీ సాన, కే రవికుమార్ లు రికార్డ్ సర్టిఫికెట్ తో పాటు మెడల్ ను ఎమ్మెల్యే ప్రేమ సాగరవుకు ప్రధానం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా4 ఎకరాల విస్తీర్ణంలో బర్నింగ్ పాయింట్లు, పలు గదుల నిర్మాణం తో పాటు, అన్ని సౌకర్యాల నిర్మాణం లతో ప్రత్యేక ఆకర్షణగా 22 ఫీట్ల ఎత్తు గల పరమశివుని విగ్రహం, 80 శాతం పచ్చదనం ఉండడం, 240 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే సోలార్ ప్యానల్ తో, వివిధ రకాలైన 500 పైగా మొక్కలతో స్మ ృతి వనం లతో కూడిన మహాప్రస్థానం అనగా హిందూ స్మశాన వాటికను కేవలం 1౦3 రోజులలో నిర్మించడం ఒక అద్భుతమని ప్రశంసించారు .

### పోగొట్టుకున్న ఫోన్లను అందజేత




**మోర్తాడ్, ఏప్రిల్ 16(మనం న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్ మండలంలో గల ధర్మోరా గ్రామానికి చెందిన గణేష్, మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్ లు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోగా, వారు మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ఫోన్ల ఆచూకీ తెలుసుకొని, తిరిగి పోగొట్టుకున్న ఫోన్లను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న ఫోన్ బాధితులైన ప్రశాంత్ కుమార్ కు, గణేష్ లకు తిరిగి వారి ఫోన్లను భీంగల్ సీ.ఐ., పి సత్యనారాయణ, మోర్తాడ్ మండల ఎస్సై బి. విక్రమ్ లు బాధితులకు తిరిగి పొన్నలు అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లను అందించినందుకు బాధితులు ప్రశాంత్ కుమార్, గణేష్ లు భీంగల్ సిఐ సత్యనారాయణకు, మోర్తాడ్ మండల ఎస్సై, బి. విక్రమ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తక్షణమే సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టాలి



- **మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, ఏప్రిల్ 16( మనం న్యూస్):** జిల్లా ఇన్చార్జ్ మంత్రికి సమస్యలు,అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు.ఆర్మూర్ పట్టణంలో ప్రారంభించిన సన్న బియ్యం సందర్భంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్న బియ్యం బువ్వను ఆర్మూర్ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో తవ్వన్న ఇంట్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్, బాల్కొండ ఇన్చార్జి నాయకుల తోపాటు సన్నబియ్యం భోజనం గావించారు. అంతేకాకుండా ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి చేతుల మీదుగా గావించారు. అనంతరం బాల్కొండ నియోజకవర్గం లోని భీంగల్ లో నియోజకవర్గస్థాయి లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మంత్రికి స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాల్కొండ నియోజకవర్గం లోని పలు సమస్యలపై నిధులు మంజూరు చేసి పరిష్కరించాలని, పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రాన్ని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు.

# ప్రతీ శిశువుకు ప్రత్యేక కేర్ ప్లాన్ ఉండాలి

- **జిల్లాలో స్టేట్ రైట్స్ కమీషన్ సభ్యులు పర్యటన**



**మహబూబ్ నగర్ 16ఏప్రిల్, (మనం బ్యూరో):** స్టేట్ చైల్ రైట్స్ కమిషన్ నల్గురు సభ్యుల(ఎస్సిపిసీఆర్) బృందం బుధవారం జిల్లాలో పర్యటించారు. కమీషన్ సభ్యులలో వందన గౌడ్, వచన్ కుమార్, మరిపల్లి చందన, ప్రేమ్ లత అగర్వాల్ లు ఉన్నారు. కమీషన్ సభ్యులు ముందుగా శిశుగృహను సందర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం వారికి స్వాగతం పలికారు తర్వాత సభ్యులు శిశుగృహ లో పిల్లల గురించి అక్కడ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు పిల్లల గురించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఆ పిల్లలకు అకుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపి చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా వంటగది సందర్శించి మంచిగా పరిశుభ్రంగా ఉందని కితాబు ఇవ్వడం జరిగింది. జిల్లాలో బాలల కార్మికుల గురించి బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ లీగల్ యాక్షన్ పెరగడం వల్ల కేసెస్ రిపోర్టింగ్ పెరుగుతుందని దానివల్ల పిల్లలకు సోషల్ ఎకానమిక్ ఎడ్యుకేషనల్ రిహాబిలిటేషన్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి శిశువుకు ప్రత్యేక కేర్ ప్లాన్ ఉండాలని సూచించారు. ఫోక్సో యాక్ట్ లో సపోర్ట్ పర్సన్ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు. స్పెషల్ నీడ్ చిల్డ్రన్ ను ఎలా హ్యాండిల్ చేయాలి అనేది జూమ్ మీటింగ్ ద్వారా కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ చేయాలని సభ్యులు వందన ఆదేశించారు. మెంటల్ ఇల్నెస్ చైల్ విషయంలో కమిషన్ తగిన సహాయం చేస్తుందని తెలిపారు. అలాగే కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమైన బాలల హక్కుల గురించి గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు డిస్టిక్ ఇన్స్పెక్షన్ కమిటీ గురించి రివ్యూ చేసి క్వార్టర్లీ ఒకసారి చైల్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ విజిట్ చేయాలని సూచించారు. స్పెషల్ నీడ్ చిల్డ్రన్ ఫుడ్ గురించి వారికి కావలసిన ఉపకరణాల గురించి మాట్లాడడం జరిగింది. పిల్లలకి సంబంధించిన చట్టాలు హక్కుల పైన కమిషన్ తగిన సూచనలు సలహాలు ఇస్తుందని అలాగే కెపాసిటీ బిల్డింగ్ కూడా ఇస్తుందని దాని ప్రకారం పని చేయాలని మాట్లాడారు. అలాగే చిల్డ్రన్ ఇన్ కాన్ఫ్లిక్ట్ విత్ లా గురించి ఆరా తీశారు. ఆఫ్టర్ కేర్ ప్రోగ్రాం గురించి ప్రొటెక్షన్ గురించి కమిషన్ రివ్యూ చేయడం జరిగింది. జిల్లాలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జువెనైల్ జస్టిస్ బోర్డ్, స్టేట్ హోమ్ విజిట్ చేసి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్పర్సన్ నయిమొద్దీన్, సిడబ్ల్యూసి సభ్యులు మాణిక్యప్ప, విజయకుమార్, జె జె బి మెంబర్ ఇస్తేర్ గ్రేస్, సిడిపిఓ శైల శ్రీ, ఏసిడిపిఓ వెంకటమ్మ, డిసిపిఓ నర్మద, శిశుగృహ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**బాల్కొండ, ఏప్రిల్ 16(మనం న్యూస్):** దుబ్బాక నియోజకవర్గ శాసనసభ్యులు కొత్త ప్రభాకరరెడ్డి పై కాంగ్రెస్ నాయకులు బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దుబ్బాక నియోజకవర్గం శాసన సభ్యులు కొత్త ప్రభాకరరెడ్డి ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అంటూ కొత్త ప్రభాకర్ మాట్లాడడం పట్ల బాల్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ప్రజలు ఎన్నుకున్న నూతన ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు పలువురు వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లు ఎవరు వారి పేర్లను బయటకు తీసి, ప్రజాస్వామ్య పద్ధతులు ఏర్పడ్డ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు కుట్ర చేసిన దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పై, మద్దతు ఇస్తున్న వ్యాపారవేత్తలు, కాంట్రాక్టర్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.




## ఫీల్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలి



**మోర్తాడు, ఏప్రిల్ 16(మనం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా అమలు చేస్తున్న జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో, క్షేత్రస్థాయిలో ఫీల్ అసిస్టెంట్లుగా పనులు, విధులు నిర్వహిస్తున్న ఫీల్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని, ఆర్మూర్ డివిజన్లోని అన్ని మండల కేంద్రాల్లో గల ఎంపీడీవో అధికారులకు ఆయా మండలాల ఫీల్ అసిస్టెంట్లు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల ఫీల్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, ఫీల్ అసిస్టెంట్ల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రంలో ఫీల్ అసిస్టెంట్లు తమ సమస్యలను ఆయా మండలంలోని ఎంపీడీవో అధికారులకు, తాసిల్దార్లకు వినతి పత్రం ద్వారా తమ సమస్యలను అందజేసినట్లు ఆయా మండలాల ఫీల్ అసిస్టెంట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఫీల్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని, వెంటనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీల్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సరియైన వేతనం అందించాలని, ఉపాధి హామీ కూలీలకు 150 రోజుల పనులు కల్పించాలని ఫీల్ అసిస్టెంట్లు వినతిపత్రంలో ప్రభుత్వానికి పేర్కొన్నారు.

# క్యాన్సర్ పట్ల భయం వద్దు

- **కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 19న ఉచిత క్యాన్సర్ శిభిరం**
- **గోడపత్రిక ఆవిష్కరించిన**
- **మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు**

**సిద్దిపేట, ఏప్రిల్ 16, మనం న్యూస్ ప్రతినిధి:** క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించి పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని సిద్దిపేట మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు.

క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకై సిద్దిపేటలో ఈ నెల 19న సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో ఉచిత క్యాన్సర్ శిభిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు బుధవారం రోజున కిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ

వైద్యులు డా. మధు, డా. శ్రవణ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరామ్ లతో కలిసి గోడ పత్రిక ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సహకారంతో సిద్దిపేటలో కిమ్స్ ఆసుపత్రి ఆధ్వ ర్యంలో పట్టణంలోని విపంచి కళా నిలయంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ క్యాంపులో మామోగ్రఫీ, పాప్స్ స్మియర్, బూత్ బ్రెస్ట్ అల్ట్రా సౌండ్, ఎండోస్కోపీ, అల్ట్రా సౌండ్, అబ్దామిన్ తోపాటు పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. కావున సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాలరంగం, మేర సత్తయ్య, మెగ్గ మహేష్, ఇర్షాద్ హుస్సేన్, పొనమల్ల రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తిరిగి సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్‌లు, నాయకులు

- చరిత్ర కలిగిన నాయకుడు మన కేసీఆరే
- మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**వేల్పూర్, ఏప్రిల్16(మనం న్యూస్):** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ సీ.ఎం.కే.సీ.ఆర్ దేన నీ మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. అన్నారు..నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వగృహంలో ఆయన సమక్షంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలువురు తిరిగి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బి బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలు చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. బాల్కొండ ఎమ్మెల్యే సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన



బాల్కొండ నియోజకవర్గం లోని మెండోరా మండలం సొన్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ గోలి ప్రకాష్ ,దూదిగం మాజీ సర్పంచ్ పసుల శ్రీనివాస్ వారి అనుచరులు, నాయకులు, కార్యకర్తలు తిరిగి సొంతగూటికి చేరడం శుభ సూచకం అన్నారు.రాదు అనుకున్న తెలంగాణ ను సుదీర్ఘ పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు.

14 ఏండ్ల ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని, సబ్బండ వర్గాల ప్రజలను ఒక్కతాటిపై తీసుకు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. బాల్కొండ నియోజకవర్గంలో మోతె, బుస్సాపూర్ లాంటి అనేక గ్రామాలు ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ ఉద్యమనికి అండగా నిలబడ్డాయి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మా తండ్రి స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ వెంట ఉద్యమ ప్రస్థానంలో మొదటి నుండి ముందుకు సాగారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వచ్చిన తెలంగాణ ను గత 10 ఏండ్లలో అనేక రంగాలలో మాజీ సీఎం, కేసీఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామి గా నిలిపారు అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో మనం అధికారం కోల్పోవడం జరిగిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ సీ.ఎం. రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చి,ప్రజలను నమ్మించి మోసం చేసి గద్దెనెక్కాడు ఆయన అన్నారు.

ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తిగా భ్రమలు తొలిగి పోయాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు, నాయకులు ,కార్యకర్తలు మళ్ళీ టిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారు.అందుకే పార్టీలో చేరుతున్నారు అని అన్నారు పాత వారికి కొత్త వారు అనే భేదాలు లేకుండా పార్టీలో చేరుతున్న వారు గ్రామాలలో ఒకరికొకరు సమన్వయం చేసుకొని పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి అని తెలిపారు.

అందరం కలిసికట్టుగా పనిచేసి మోసపూరిత కాంగ్రెస్ ను గద్దె దించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తిరిగి మళ్ళీ మనం అందరం భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్,మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి,మాజీ ఎం.పి.పి. కమలాకర్, మాజీ ఎంపిటిసి దేవేందర్,బాబా,మాజీ సర్పంచ్ లు నాగుల నర్సయ్య ,గంగారెడ్డి,రాజారెడ్డి, గంగారెడ్డి మరియు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళాకు మంచి స్పందన



**కామారెడ్డి, ఏప్రిల్ 16 ( మనంప్రతినిధి ) :** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యూ లాండ్ లాబరేటరీ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేఖ్ సలాం పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న జాబ్ మేళాలు నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని నోడల్ అధికారి తెలిపారు. అదేవిధంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17వ తేదీన, బిచ్కుంద ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 18వ తేదీన జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి షేఖ్ సలాం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మొహమ్మద్ ఎజాజ్, శ్రీధర్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ హకీమ్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు స్వరూప్, సమీ, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్, లైబ్రరియన్ కార్తీక్, న్యూ ల్యాండ్ ల్యాబరేటరీ సంస్థ ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 16 ( మనం న్యూస్ ):** కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం బార్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడుగా నంద రమేష్, ఉపాధ్యక్షుడిగా చికోటీ మురళి, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి గా మోహన్ రెడ్డి, కోశాధికారిగా వేణుప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎం. డి.సలీం, అంగ్రేజీ, విఠల్ రావు, యాదగిరి, అన్సర్ అలీ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నంద రమేష్ మాట్లాడుతూ., న్యాయవాదుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందు ఉండి న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో




కామారెడ్డి జిల్లా జడ్జి వరప్రసాద్, జిల్లా అదనపు జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బట్టు దీక్ష పాల్గొన్నారు.

# గంగమ్మ మాత దేవికి ప్రత్యేక పూజలు

**కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 16(మనం న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి మండలంలో గల బషీరాబాద్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ జాతర వేడుకలలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి, కమ్మర్పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల కోరిక మేరకు విచ్చేసి గ్రామస్తుల, దీక్షపరుల తో ప్రత్యేక పూజలు జరిపారు. గంగమ్మ మాత తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించి, వేద పండితుల ప్రత్యేక పూజలు జరిపి, తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



## జాతీయం- అంతర్జాతీయం

# ఈడీని రద్దు చేయాలి: అఖిలేశ్ యాదవ్

**భువనేశ్వర్, ఏప్రిల్ 16:** ఆర్థిక సంబంధిత నేరాలను దర్యాప్తు చేసేందుకు ఇతర ఏజెన్సీలు ఉన్న నేపథ్యంలో ఈడీని రద్దు చేయాలని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏర్పాటు అయ్యిందని, ఇప్పుడు అదే సంస్థ నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్



పేర్కొన్నారు. ఆర్థిక సంబంధిత నేరాలను దర్యాప్తు చేసేందుకు ఇతర ఏజెన్సీలు ఉన్న నేపథ్యంలో ఈడీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒడిశాలో పర్యటనలో ఉన్న అఖిలేశ్.. నేషనల్ హెరాల్ కేసులో సోనియా, రాహుల్‌పై ఈడీ ఛార్జిషీటు దాఖలును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసనలు చేస్తుండడంపై ఇలా స్పందించారు. ''నేషనల్ హెరాల్డ్ కంటే ఈడీ గురించి మాట్లాడుతా. ఈడీని ఏర్పాటు చేసింది కాంగ్రెస్. కానీ, అదే సంస్థతో ఇప్పుడు ఆ పార్టీ ఇబ్బందులు పడుతోంది. ఆర్థిక నేరాలపై దర్యాప్తు చేసేందుకు ఇన్‌కమ్‌టాక్స్ డిపార్టుమెంట్ వంటి అనేక సంస్థలు ఉన్నాయి. అందుకే ఈడీ అవసరం లేదు. దాన్ని రద్దు చేయాలి'' అని అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ మోడల్ ఏమేరకు విజయం సాధించిందని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. యూపీలో రెండు ఇంజిన్లు వేర్వేరు లైన్లలో వెళ్తున్నాయని విమర్శించారు. ఒడిశాలో ఏం జరుగుతోందనే విషయం తనకు తెలియదన్న ఆయన.. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు చూపడం లేదన్నారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

**ఢిల్లీ, ఏప్రిల్ 16:** తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్‌ను ప్రస్తుత సీజేఐ సిఫార్సు చేశారు. తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమేరకు ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కేంద్ర న్యాయశాఖకు సిఫార్సు చేశారు. జస్టిస్ ఖన్నా పదవీకాలం మే 13న ముగియనుంది. మరుసటి రోజు నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబర్ 24న భూషణ్ రామకృష్ణ గవాయ్



జన్మించారు. జస్టిస్ గవాయ్ 1987 నుంచి 1990 వరకు బాంబే హైకోర్టులో ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత నాగపూర్ బెంచ్‌లోనే ప్రధానంగా తన ప్రాక్టీస్ కొనసాగించారు. 1992 నుంచి 1993 వరకు అక్కడే అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. అనంతరం నవంబర్ 12, 2005లో బాంబే హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. మే 24, 2019న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ గవాయ్.. ఈ ఏడాది నవంబర్ 23 వరకు సీజేఐగా సేవలందించనున్నారు.

# ఇరాన్ను చుట్టుముడుతున్న అమెరికా..: మరో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ తరలింపు

**టహరాన్, ఏప్రిల్ 16:** ఓవైపు ఇరాన్‌తో అణుచర్చలు మొదలుపెట్టిన అమెరికా మరోవైపు మెల్లగా టెహరాన్‌పై ఒత్తిడి పెంచే వ్యూహం అనుసరిస్తోంది. ఈక్రమంలో తన అత్యాధునిక ఆయుధాలను ఆ దేశం చుట్టూ మోహరిస్తోంది. వాస్తవానికి ఈ చర్చలు మొదలుకావడానికి ముందే అమెరికా తన రెండో ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ కార్ల్ విన్సన్‌ను ఈ ప్రాంతం వైపు నడిపించడం మొదలుపెట్టింది. దీంతోపాటు క్యారియర్ స్ట్రైక్ గ్రూపులోని పటాలం మొత్తం అరేబియా సముద్రం దిశగా ప్రయాణం మొదలుపెట్టాయి. ఇక అప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ హారీ ఎస్ ట్రూమన్ కూడా



ఇలాంటి దాడులు హూతీలపై చేపడుతున్న విషయం తెలిసిందే. మరోవైపు అణుచర్చలు విఫలమైతే ఇరాన్ న్యూక్లియర్ స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేరుగా హెచ్చరిస్తున్నారు. దీనికి ఇరాన్ కూడా దీటుగా స్పందిస్తూ.. ప్రస్తుతం ఉన్న యూరేనియం నిల్వలతో తాము తేలిగ్గా అణుబాంబును తయారు చేయగలమని చెబుతోంది. ఇరాన్-అమెరికాల మధ్య తొలివిడత చర్చలు ఒమన్‌లో జరిగాయి. అమెరికా ప్రతినిధిగా స్టీవ్ విట్‌కాఫ్ పాల్గొన్నారు. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ కూడా చర్చలు సాఫీగా జరుగుతున్నట్లు ధ్రువీకరించడం విశేషం. ఈ పరిణామాలపై సంప్రదింపులు, సలహాల కోసం ఇరాన్ బృందం ఒకటి ఇప్పటికే రష్యాకు కూడా వెళ్లింది. ఇక ఇరుదేశాల తొలి సమావేశం తర్వాత ట్రంప్ స్పందిస్తూ ర్యాడికలైజేషన్ అయిన దేశాల వద్ద అణుబాంబులు ఉండకుండా చేయడమే దీని ఉద్దేశమన్నారు. ఇక ఇరాన్‌పై సైనిక చర్య ఆప్షన్‌ను ఆయన కొట్టిపారేయలేదు.

**ఇరాన్ చుట్టూ బాంబర్లు.. స్టెల్త్ ఫైటర్లు..!**

ఇక అమెరికా రెండో విమాన వాహక నౌక కార్ల్ విన్సన్ ఒమన్‌లోని సొకొత్రా ద్వీపం సమీపం నుంచి పనిచేయనుంది. ఈ నౌకతోపాటు.. ఈ గ్రూపులో యూఎస్ఎస్ ప్రిన్సటన్, యూఎస్ఎస్ స్టైట్, యూఎస్ఎస్ విలియమ్ పి లార్సెన్స్ ఉన్నాయి. కార్ల్ విన్సన్ నౌకపై ఎఫ్-35, ఎఫ్18 విమానాలు ఉన్నాయి. వీటికితోడు అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ కూడా దాడులకు సన్నాహాలు చేస్తోంది. దీని స్థావరం బహ్రెయిన్‌లోని మనమాలో ఉంది. ఇది ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ పర్షియాలో కార్యకలాపాలకు బాధ్యత వహిస్తుంది. అమెరికా కీలక స్థావరమైన డియాగో గార్సియాలో అమెరికా బీ-2 స్టెల్త్ బాంబర్లను మోహరించింది. ప్రపంచంలోనే వీటిని తలదన్నే బాంబర్లు లేవనే చెప్పాలి. ఇది ఇరాన్‌లో అండర్‌గ్రౌండ్ స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకోగలదు. అమెరికా వద్ద ఇలాంటివి మొత్తం 20 ఉంటే.. వీటిల్లో ఆరింటిని ఇరాన్ సమీపంలోకి తరలించాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

# భాషకు మతం లేదు.. పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**ఢిల్లీ, ఏప్రిల్ 16:** నేమ్ బోర్డుల్లో ఉర్దూను ఉపయోగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. భాష అనేది మతం కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. నేమ్ బోర్డుల్లో ఉర్దూను ఉపయోగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. మున్సిపల్ కౌన్సిల్ పరిధిలోని నేమ్ బోర్డులపై మరాఠీతో పాటు ఉర్దూను ఉపయోగించడాన్ని సవాలు చేస్తూ మహారాష్ట్రలోని అకోలా జిల్లా పాటూరు మాజీ కౌన్సిలర్ వర్షతాయ్ సంజయ్ బగాడే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మున్సిపల్ కౌన్సిల్లో జరిగే పనులన్నీ మరాఠీలోనే



నిర్వహించాలని.. ఉర్దూను సైన్ బోర్డులపై ఉపయోగించడానికి అనుమతించకూడదని తన పిటిషన్లో పేర్కొన్నారు. అంతకుముందు ఆమె అభ్యర్థనను మున్సిపల్ కౌన్సిల్ తిరస్కరించింది. ఆ తర్వాత బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. అక్కడా అనుకూలంగా ఫలితం రాలేదు. దీంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

దీనిపై జస్టిస్ సుధాంశ్ ధులియా, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ''భాష ఒక సమాజానికి, ఒక ప్రాంతానికి, ప్రజలకు చెందినది. ఒక మతానికి సంబంధించినది కాదు. భాష అనేది ఒక సంస్కృతి. సమాజం, ప్రజల నాగరికత పురోగతిని కొలవడానికి ఇది ఒక కొలమానం. ఉర్దూ విషయంలో కూడా అంతే'' అని ధర్మాసనం స్పష్టం చేసింది.

స్థానికులు చాలా మంది ఆ భాషను అర్థం చేసుకున్నందున ఉర్దూను నేమ్‌బోర్డుల్లో మున్సిపల్ కౌన్సిల్ అలానే ఉంచిందని కోర్టు వ్యాఖ్యానించింది. మున్సిపల్ కౌన్సిల్ చేయాల్సిందల్లా సమర్థవంతమైన కమ్యూనికేషన్‌ను రూపొందించడమే అని పేర్కొంది. 2022 చట్టం లేదా ఇతర ఏ చట్టంలోని నిబంధనల్లోనూ ఉర్దూ వాడకంపై నిషేధం లేదని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తాము ఏకీభవిస్తున్నామని చెప్పి అత్యున్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

# అమిత్ షాను ప్రధాని మోదీ నియంత్రించాలి: మమత

**కోల్‌కతా, ఏప్రిల్ 16:** వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా బెంగాల్లో చెలరేగిన హింసలో హోంమంత్రి అమిత్ షా హస్తం ఉందని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. వక్ఫ్ (సవరణ) చట్టం-2025కి వ్యతిరేకంగా బెంగాల్లో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారడంలో అమిత్ షా హస్తం ఉందని ఆరోపించారు. ఇది ఒక పద్ధతి ప్రకారం జరిగిన హింస అని.. ఇందుకోసం అమిత్ షా, బీఎస్ఎఫ్ కలిసి కుట్రపూరితంగా బంగ్లాదేశీయులను రాష్ట్రంలోనికి వదిలారని వ్యాఖ్యానించారు.



దర్యాప్తు సంస్థలను అస్త్రంగా చేసుకుని ప్రతిపక్ష నేతలను భయపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. సొంత రాజకీయ అజెండాను నెరవేర్చుకోవడానికి దేశానికి హాని చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ.. అమిత్ షాను నియంత్రించాలని అన్నారు.

ముర్షిదాబాద్ అల్లర్ల వెనుక సరిహద్దు అవతల నుంచి వచ్చిన వ్యక్తుల పాత్ర ఉందని నిఘా వర్గాలు తమకు తెలిపాయని మమత పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లోని ఘర్షణలకు సంబంధించిన దృశ్యాలను బెంగాల్లో జరుగుతున్నట్లు చెబుతూ సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మమతాబెనర్జీ ఆరోపించారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమ పార్టీ ముందంజలో ఉందని అన్నారు. ఈ విషయంపై ప్రజలు శాంతియుత నిరసనలు చేపట్టాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధానిని కోరారు. హింసాకాండలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల నష్ట పరిహారం ఇస్తామని మమత ఈ సందర్భంగా ప్రకటించారు. ఘర్షణల్లో బీఎస్ఎఫ్ పాత్రపై దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

# తొలి త్రైమాసికంలో చైనా ఆర్థిక వృద్ధి 5.4 శాతం

**బీజింగ్, ఏప్రిల్ 16:** అమెరికా సుంకాల వేళ తొలి త్రైమాసికంలో 5.4 శాతం ఆర్థిక వృద్ధి నమోదు చేసినట్లు చైనా వెల్లడించింది.అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రమవుతోంది. ఇరుపక్షాలు టారిఫ్లతో విరుచుకుపడుతున్నాయి. అయితే.. అమెరికా కొత్త సుంకాల వేళ తమ ఆర్థికవృద్ధి మెరుగ్గానే



ఉందని చైనా ప్రకటించింది. మొదటి త్రైమాసికంలో తమ ఆర్థిక వ్యవస్థ అంచనా వేసిన 5.4 శాతం వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించింది. అగ్రరాజ్యం కొత్త సుంకాలను విధించకముందే ఎగుమతిదారులు వస్తు సరఫరాలను పెంచడంతో ఇది సాధ్యమైందని పేర్కొంది. ''ప్రాథమిక అంచనాల ప్రకారం.. మొదటి త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి స్థిర ధరల వద్ద 5.4 శాతం పెరిగింది'' అని బీజింగ్ నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ వెల్లడించింది. అంతకుముందు ఏఎఫ్పీ అంచనా వేసిన 5.1 శాతం కంటే ఇది ఎక్కువకావడం గమనార్హం. పారిశ్రామిక ఉత్పత్తి కూడా తొలి త్రైమాసికంలో 6.5 శాతం పెరిగింది. ఇది 2024 చివరి మూడు నెలల్లో 5.7 శాతంగా ఉంది. ఇక కీలకమైన రిటైల్ అమ్మకాలు గత ఏడాదితో పోల్చితే 4.5 శాతం పెరిగినట్లు ఎన్‌బీఎస్ వెల్లడించింది. అయితే.. ప్రపంచ ఆర్థిక వాతావరణం మరింత సంక్లిష్టంగా, తీవ్రంగా మారుతోందని.. వృద్ధిని పెంచడం అవసరమని బీజింగ్ పేర్కొంది. అమెరికా-చైనాల మధ్య టారిఫ్ల యుద్ధం తీవ్రమవుతున్న విషయం తెలిసిందే. ట్రంప్ ఇటీవల పలు దేశాలపై పరస్పర సుంకాలు ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం యూఎస్‌తో వాణిజ్యఒప్పందం కుదుర్చుకునేందుకు కొన్ని దేశాలు సిద్ధమయ్యాయి. దీంతో ప్రతిఘటించని దేశాలకు టారిఫ్ల నుంచి 90 రోజుల విరామం కల్పించారు. అయితే, చైనా మాత్రం అందుకు విరుద్ధంగా అమెరికా వస్తువులపై సుంకాల శాతాన్ని పెంచుకుంటూ వచ్చింది. దీంతో చైనా వస్తువులపై ట్రంప్ 145 శాతం సుంకం విధించగా.. చైనా కూడా అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో ఇరుదేశాల మధ్య ట్రేడ్ వార్ మొదలైంది. మరోవైపు ఇరు దేశాలు భారీగా పరస్పర సుంకాలు ప్రకటించుకున్న నేపథ్యంలో తమ దేశంలోని అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడం కూడా చైనా నిలిపివేసింది. ఈక్రమంలో వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలకు రావాల్సింది చైనానే అని, తమకు ఆ అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

# తండ్రి పేరు చెప్పొద్దని.. 15 మిలియన్ డాలర్ల ఆఫర్‌ఎలాన్ మస్క్‌పై రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఆరోపణలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** తన బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్ అనే విషయాన్ని దాచిపెట్టేందుకు టెస్లా సీఈవో 15 మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారని రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఆరోపించారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ సంచలన ఆరోపణలు చేశారు. తమ ఇద్దరికి పుట్టిన చిన్నారికి తండ్రిగా తన పేరును బయటపెట్టొద్దని మస్క్ తనను కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు 15 మిలియన్ డాలర్లు ఆఫర్ చేసినట్లు వెల్లడించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లెయిర్ ఈ విషయాలు తెలిపారు. కొన్ని నెలల క్రితం తాను ఓ బిడ్డకు జన్మనిచ్చానని.. తన చిన్నారికి ఎలాన్ మస్క్ తండ్రి అంటూ ఇటీవల సెయింట్ క్లెయిర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. తమ బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలోఉంచుకొని ఇంతకుముందు తాను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదని వివరించారు. కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఆ విషయాన్ని



బయటపెట్టాలని ప్రయత్నించినందున తానే దీన్ని వెల్లడించినట్లు తెలిపారు. ''నా చిన్నారి తన వల్లే జన్మించిందనే విషయాన్ని బయటకు చెప్పేందుకు మస్క్ ఇష్టపడలేదు. ఈ విషయాన్ని నన్ను కూడా దాచిపెట్టాలని కోరారు. మస్క్‌తో అనుబంధాన్ని, బిడ్డ తండ్రి ఎవరనేది దాచిపెట్టేందుకు నాకు 15 మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. అందుకు సంబంధించి పత్రాలపై సంతకాలు చేయమన్నారు. ఒకవేళ ఒప్పందాన్ని విస్మరిస్తే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి వస్తుందని అందులో పేర్కొన్నారు. మా బిడ్డకు 21 ఏళ్లు నిండేంత వరకు నెలనెలా లక్ష డాలర్లు ఇస్తానన్నారు. కానీ, నేను ఆ పత్రాలపై సంతకం చేయలేదు. ఎందుకంటే, నా చిన్నారి అంత రహస్యంగా పెరగడం నాకు ఇష్టం లేదు'' అని పేర్కొన్నారు. అయితే.. తన బిడ్డ జన్మకు మస్క్ కారణమంటూ గతంలో ఆష్లీ సెయింట్ క్లెయిర్ వ్యాఖ్యానించడంతో అతడి అభిమానులు ఆమెపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నాడు దీనిపై స్పందించిన మస్క్.. ఆమెకు 2.5 మిలియన్ డాలర్లు ఇచ్చినట్టు తెలిపారు . కానీ, ఆ బిడ్డ తన వల్లే జన్మించిందా..? లేదా..? అనే విషయం తనకు తెలియదని అన్నారు. క్లెయిర్‌కు టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ ఇచ్చిన ఆఫర్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

మనం Manam Nalgonda నల్గొండ

# ఆదివాసీ హక్కుల పోరాట సభ కరపత్రం ఆవిష్కరణ

**మేడిపల్లి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ స్తూపం వద్ద ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 న బద్దం ఎల్లారెడ్డి భవన్, గణేష్ నగర్, కరీంనగర్ లో తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని బుధవారం రోజున మేడిపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కొల్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్, ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,



దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భూక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందని, ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు. కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య, రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టిజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, అలిండియా ఫార్వార్డ్ బ్లాక్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎదులాపురం దుబ్బ రాజాం, కాల్వ మల్లిఖార్జున్, నూతిపెల్లి కొండయ్య, ప్రేమ్ కుమార్, భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ, ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పై బీజేపీ కక్ష ్య పూరిత చర్యలు

- మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**మంచిర్యాల, ఏప్రిల్ 16(మనం న్యూస్):** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడీ ద్వారా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల మీద బీజేపీ నాయకులు రాజకీయ కక్షపూరితంగా ఇబ్బంది పెడుతున్నారని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ఆరోపించారు. ఏఐసీసీ, టీపిసిసి పిలుపు మేరకు బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు నేషనల్ హెరాల్



విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ఐ.టి ఆఫీస్ వద్ద మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ధర్నాచశారు. ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ గారు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పై,నాయకులపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నదని ,ఇక్కడ ఎవరు భయపడరని ,కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు సేవ చేసే పార్టీ అని, ప్రజల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ అని అన్నారు .ఈ నిరసన ధర్నాలో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ధర్నా సందర్భంగా కేంద్ర మార్షల్ సిబ్బందికి , కాంగ్రెస్ పార్టీ నాయకులకు మధ్య కొంత సేపు తోపులాట జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఫ్యాక్స్ చైర్మన్ వినోద్

**మేడిపల్లి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి మేడిపల్లి



మండలంలోని ఆయా గ్రామాలలో దమ్మన్నపేట, మొత్కరావుపేట, గోవిందారం, వెంకట్రావుపేట, ఒడ్యాడ్ కాచారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చెర్మెన్ మాదం వినోద్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదం వినోద్ మాట్లాడుతూ రైతులు పండిచిన పంటలను దళారుల వద్ద అమ్ముకొని మోసపోవద్దని ప్రభుత్వ కేంద్రాలను ధాన్యం అమ్మకానికి ఉపయోగించుకోవాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏదురైన మా దృష్టికి తీసుకోవచ్చిన ఎడల ఆ సమస్యను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేస్తు పరిష్కరించే దిశగా మేము ముందుంటామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, ఏఈఓ మంజుల,మార్కెట్ కమిటీ సభ్యులు దాసరి గణేష్, సురకంటి రాజిరెడ్డి,అయిత మోహన్, మొబిన్, మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఎండి సయ్యద్, సాయిని గంగారెడ్డి, రాఘవ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్, రాజేష్, గంగాధర్, ఆనంద్, అజేయ్, సాగర్, లజర్, రాజన్న, జలందర్ రెడ్డి, లింగారెడ్డి, రైతులు,మహిళలు, ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువకులు, తదిరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి
- గోదావరిఖని ఏసీపీ రమేష్

**మంచిర్యాల, ఏప్రిల్ 16( మనం న్యూస్):** అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని సి.ఈ అర. క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ లో భాగంగా బుధవారం స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్లోకి రిక్రూట్మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,



దేహదారుఢ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అదే విదంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామని, దీన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని అన్నారు .ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు.

# సంకటాలను తొలిగించే... సంకష్టహర చతుర్ధి

**గంగాధర, ఏప్రిల్ 16, (మనం న్యూస్):** మహాగణపతిని పూజించే పూజలలో సంకష్టహర చతుర్థి చాలా విశిష్టమైనది. ప్రతినెల కృష్ణ పక్షంలో వచ్చే సంకష్టహర చతుర్థి పురస్కరించుకొని గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ఆనందగిరి సుందర శాస్త అయ్యప్ప స్వామి ఆలయంలోని గణనాథుని సన్నిధిలో సంకష్టహర చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు



స్వామివారికి పంచామృతాభిషేకం, హారతి, మంత్రపుష్పం పూజాదికాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి బిల్వపత్రాలు, తెల్ల జిల్లేడు పూలు, గరికలు, వివిధ రకాల నైవేద్యాలు, పండ్లు,పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. అనంతరం చంద్ర దర్శనం తర్వాత భక్తులు ఉపవాసం విరమించారు. సంకష్టహర చతుర్థి రోజున భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటిస్తారు. వినాయకుని ముందుగా భక్తిశ్రద్ధలతో పూజించి రాత్రి మంగళకరమైన చంద్ర దర్శనం తర్వాత ఉపవాసం విరమిస్తారు. వినాయకుడు అన్ని అడ్డంకులను తొలగించేవాడని, ఈ రోజున వినాయకుడిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని, నానా కష్టాలు, భాదలు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం.

# కల్వచర్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

**రామగిరి ఏప్రిల్ 16 మనం న్యూస్:** కల్వచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తో కలిసి తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ కలిసి ప్రారంభించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు అండగా ఉంటామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి నాగేశ్వరరావు,

ఏపిఎం స్వరూప రాణి, వివో అధ్యక్షురాలు స్వరూప , సిఎలు శోభారాణి,సుజాత, సింగిల్ విండో డైరెక్టర్ సైడ్ల సత్యం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కోలిపాక సారయ్య , కాంగ్రెస్ బీసీ ప్రెసిడెంట్ వీరవేణి రాజమౌళి మరియు కాంగ్రెస్ నాయకులు, హమాలీ సంఘం, మహిళా సభ్యులు, రైతులు తదితరులు పాల్గొనారు.



# ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పాలి

- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ, ఏప్రిల్ 16( మనం న్యూస్):** అధికారంలో రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులకు అరెస్ట్ చేయడం



ఎంతవరకు సమంజసం అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంకు వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

తులం బంగారం హామీ నెరవేర్చ మని అడిగినందుకు బిఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీఛార్జ్ నిరసనగా భీంగల్ కేంద్రంలో ధర్నా నిరసన కార్యక్రమం చేయడం మా హక్కు అని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతి ప్రోగ్రాం లో టిఆర్ఎస్ పార్టీ నిరసన సేగా కు గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

# రేషన్ దుకాణ దారురులు అక్రమ విక్రయాలు చేస్తే చర్యలు తప్పవు

- సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్.

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 16(మనం న్యూస్):** రేషన్ దుకాణ దారురులు అక్రమ విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్అన్నారు. రేషన్ బియ్యం అక్రమ నిల్వల పక్కా సమాచారంతో సివిల్ సప్లై అధికారులు తనిఖీ నిర్వహించారు. బుధవారం కోర్టు ఏరియాలో 12 వ నెంబర్ చౌక ధరల దుకాణం షాపు లో సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్ తనిఖీ చేశారు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భూమేష్ పంచనామ నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ రేషన్ షాపులో 60 క్వింటాళ్ల 31 కిలోలకు బదులుగా 21 క్వింటాళ్ల 50 కిలోల బియ్యం ఉన్నాయన్నారు. ఇందులో 38 క్వింటాళ్ల 20 కిలోలు తక్కువగా బియ్యం ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా సన్న బియ్యం 30 క్వింటాళ్లకు గాను 13 క్వింటాళ్ల 90 కిలోలు తక్కువగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. షాపు



నిర్వాహకులు కే. అనసూర్య పై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీ లో సివిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా గతం లోనే ఇదే చౌక ధరల దుకాణంపై 6ఏ కేసు నమోదు అయినప్పటికీ సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు తీసుకోకపోవడం వలననే రేషన్ షాప్ ను ఇష్టారాజ్యం గా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ రేషన్ షాప్ లైసెన్స్ ను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి నిధులు మంజూరు చేయండి

- మాజీ శాసనసభ్యులు,చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలోరేకొండ గ్రామ అభివృద్ధి కమిటీ మంత్రి కొండా సురేఖ ను కలిసి విన్నపం

**చిగురుమామిడి, ఏప్రిల్ 16 (మనం న్యూస్):** చిగురుమామిడి మండలంలోనిరేకొండ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ను మాజీ శాసనసభాక్షనేత చాడ వెంకటరెడ్డి గౌరవ అధ్యక్షులు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కమిటీ సభ్యులతో సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని ప్రతినిత్యం పూజలు అందుకుంటున్న లక్ష్మీ నరసింహస్వామి గుడి నిర్మాణానికి



అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు దానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు మంత్రిని కలిసిన వారిలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ అరిగెల రమేష్ కాసాని సతీష్ అన్న సదానందం తంగేళ్ల అంజయ్య కొలిపాక వేణు గాదెపాక రవీందర్ బిల్ల తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జ్యుడిషియల్ మినిస్టరియల్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ ఆన్లైన్ పరీక్ష

**రామగిరి ఏప్రిల్ 16 మనం న్యూస్:** తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యుడిషియల్ మినిస్టరియల్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ ఆన్లైన్ పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రశాంతంగా ముగిసింది. జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు జరిగిన పరీక్షలో ఉదయం 100 మందికి 67 మంది హజరు కాగా 33 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ బి' విష్ణువర్ధన్ తెలిపారు. అలాగే సాయంత్రం జరిగిన పరీక్షలు 56 మంది హజరు కాగా 44 మంది.పరీక్షకు దూరంగా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బండోబస్తు నిర్వహించారు.



# ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించాలి

- తాగునీటి సరఫరా, సన్నబియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి
- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి

**నిజామాబాద్, ఏప్రిల్ 16(మనంప్రతినిధి):** ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ,తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, మార్కెటింగ్, పౌర సరఫరాలు, హౌసింగ్, భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు. ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలలో, ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని, తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కగా పర్యవేక్షిస్తూ, సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు




తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తికి ప్రతీరోజూ కనీసం వంద లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 150 లీటర్ల చొప్పున నీటి సరఫరా జరగాలన్నారు. ఆర్మూర్ పట్టణానికి అమృత్ పథకం కింద 43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, రోడ్డు నిర్మాణాలు, మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, నిజామాబాద్ జిల్లా నుండి ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. కాగా, జిల్లాలో యాసంగిలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా కాగా, వాటిలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. మొత్తం 690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే 426 కేంద్రాల ద్వారా రూ. 562 కోట్ల విలువ చేసే 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా ఇళ్ళను నిర్మింపజేసి, ఆ తరువాత బిల్లులను మహిళా సంఘాలకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, మండల, గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా రెండు రోజుల్లోపు వాటిని అందించాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ పక్షం రోజుల్లో మంజూరీలు తెలిపేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా ఇంటింటి సర్వే ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల భారం ఉన్నా... వాగ్దానాలను అమలు చేస్తున్నాం

- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిజామాబాద్, ఏప్రిల్ 16(మనంప్రతినిధి):** గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు.




అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు. కాగా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 4.59 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల చెక్కుల పంపిణీలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా కౌంటర్లను నెలకొల్పి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన...

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రూ. 3 కోట్లతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి త్రాగునీరు సరఫర యాక్షన్ ప్లాన్ పై ప్రత్యేక అధికారుల సమావేశం

**మహబూబాద్, ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** ప్రభుత్వ సూచనలు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని అన్ని మండలల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్లాన్ త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండలాల వారిగా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, సంబంధిత అధికారులతో కలిసి ప్రత్యేక అధికారులు మండల కార్యాలయాలలో సమావేశాలు ఈ రోజు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ



వికాసం పథకం అమలు దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనలు ప్రకారం అధికారులు వ్యవహరించాలని తెలిపారు.వేసవి కాలం నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలనీ, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ,మిషన్ భగీరథ ,మున్సిపల్, తదితర సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలన్నారు. స్థానిక త్రాగునీటి వనరులను సంరక్షించాలని ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీరు వృధా చేయకుండా ముందస్తు ప్రణాళికలు ప్రకారం ఉండాలని సూచించారు. జిల్లాలోని మున్సిపల్ పరిధి, (1320) హ్యాబిటేషన్స్ లలో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి.మరియన్న, డోర్నకల్ మండల ప్రత్యేక అధికారి నరసింహమూర్తి,మరిపెడ మండలం ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,నరసింహాల పేట మండలం ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్,కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్,బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తొర్రూరు మండల ప్రత్యేక అధికారి ఏడీఏ , దంతాలపల్లి మండల ప్రత్యేక అధికారి వీరన్న,తదితర జిల్లా అధికారులు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించారు.

# తహసీల్దార్లుకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి,ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లతో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలపై రూపొందించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహణకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అవగాహన సదస్సులకు అధిక సంఖ్యలో ప్రజలు వచ్చేలా గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ నూతన చట్టంపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని



అన్నారు.ప్రజలు కార్యాలయాలకు వచ్చినపుడు, వారికి చట్టం యొక్క నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూ భారతి హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి ప్రజలకు సహాయతను అందచేయాలని ఆదేశించారు. గతంలో ఉన్న ధరణి స్థానంలో ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం యొక్క విధి విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజల యొక్క స్పందన సేకరించాలని అన్నారు. అవగాహన సదస్సులలో నూతన చట్టం ఏ విదంగా అమలు జరుగుతుంది, చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుతో పాటు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో జరుగుతుందని, విధుల నుండి తొలగించడం కూడా ఉంటుందని, చాలా జాగ్రత్తగా చట్టం ప్రకారం సేవలు అందించాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహణపై మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం రైతుల చుట్టం అనే నాలుగు పేజీలతో కూడిన పుస్తకాన్ని తహసీల్దార్లకు అందచేశారు.అంతకు ముందు భూ భారతి చట్టం యొక్క విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్ ,ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** బుధవారం గీసుకొండ మండల కేంద్రంలో దౌడు సంపత్ రాజకుమారి బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఇంటి యజమానులు వీరి ఆతిథ్యానికి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి సాధారణ కుటుంబం కూడా సన్న బియ్యని రోజువారీ ఆహారంగా తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.అన్నదాత సుఖీభవ అని దీవిస్తూ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీర ను బహుమానంగా సమర్పించగా, ఎమ్మెల్యే ఇంటి ఆడపడుచుల ఆడపడుచులకు కట్నం పెడుతూ పెద్దన్నల వారి కష్ట సుఖాలలో పాలుపంచు కుంటానని వారు అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్షంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్ డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గ ప్రారంభించినందున జిల్లాలో ప్రజలుకు సన్న బియ్యం ఏమేరకు లబ్ధి పొందుతున్నాయని స్వయంగా ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలంలోని సన్నబియ్యం లబ్ధిదారుడు దౌడు సరోజన ఎల్లయ్య దంపతుల ఇంట్లో సన్న బియ్యం తో సహా పంక్తి భోజనం చేశారు.

# రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

- జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని
- అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు



**ములుగు,ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బిల్డింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగును. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**భూపాలపల్లి,ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా రాహుల్ శర్మ అన్నారు బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రక్రియపై గృహ నిర్మాణ శాఖ, డిఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు కేటాయింపులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిరుపేదల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 145 గ్రామ పంచాయతీల పరిధిలో 33089 దరఖాస్తులు, మంథని నియోజకవర్గ పరిధిలోని 84 గ్రామ పంచాయతీల పరిధిలో 18634 మొత్తం 51723 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలకు లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన మార్గదర్శకలపై ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ వరకు ప్రాథమిక విచారణ పూర్తి చేయాలని అట్టి జాభితాను తిరిగి గెజిటెడ్ అధికారి ద్వారా సూపర్ చెక్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆడుకుంటుంది

**వరంగల్, ఏప్రిల్ 16 (మనం ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ లో బుధవారం సంగెం మండలం తిమ్మాపూర్ , గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామాల్లో నేషనల్ గ్రీన్ హై వే నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో ఏర్పాటు చేసిన ఆర్బిటేషన్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణం వలన వరంగల్ జిల్లా పారిశ్రామికంగా అభివృధి చెందుతుందని భవిషత్ లో హైద్రాబాదు రాజధాని తర్వాత రెండో రాజధానిలా వరంగల్లు ను చూడవచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు. నేషనల్ హైవే ఆక్ట్ అనుసరించి రైతులకు న్యాయం చేయుటకు సిద్ధంగా ఉన్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, సంగెం తాసిల్దార్ రాజ్ కుమార్, గీసుకొండ తహసిల్దార్ రియాజ్ ఉద్దీన్ లు, సంబంధిత గ్రామ రైతులు పాల్గొన్నారు.




# వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్,ఏప్రిల్ 16(మనం ప్రతినిధి):** వేగవంతం గా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో



ఇండోర్ స్టేడియం ప్రాంతం లో సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను బుధవారం మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి పనులు కొనసాగుతున్న తీరు పట్ల మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో జాప్యం సరికాదని మేయర్ అన్నారు. పనులు త్వరితగతిన పుర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్టర్ అధికారిని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ధోని కాలికేమైంది?



లఖ్ నవూ సూపర్ జెయింట్స్ తో మ్యాచ్ లో మెరుపు ఇన్నింగ్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ విజయంలో కీలకపాత్ర పోషించాడు కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని. మ్యాచ్ ముగిసిన తర్వాత అతడు కుంటుతూ టీమ్ హోటల్ లోకి వెళ్లాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతం అయింది. బహుమతి ప్రదానోత్సవంలోనూ మహి అసౌకర్యంగా కనిపించాడు. మహి గాయపడ్డాడని.. అతడు తర్వాతి మ్యాచ్ ల్లో ఆడడం కష్టమేననే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ''ధోని పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నట్లు కనిపించట్లేదు. లఖ్ నవూ ఇన్నింగ్స్ చివరికి వచ్చేసరికి అతడు లెగ్ సైడ్ పడిన బంతులను అందుకోవడానికి ఇబ్బంది పడ్డట్లున్నాడు. బ్యాటింగ్ చేసేటప్పుడు కూడా వికెట్ల మధ్య చురుగ్గా పరుగెత్తలేదు. కానీ తన శక్తిని కూడదీసుకుని కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి చెన్నైని గెలిపించాడు. లఖ్ నవూ నుంచి అతడు విజయాన్ని లాగేసుకున్నాడు'' అని టీమ్ ఇండియా మాజీ ఆల్ రౌండర్ సంజయ్ బంగర్ అన్నాడు.

## మేం చాలా చెత్తగా ఆడాం కదా: రహానే



ఐపీఎల్ 2025 సీజన్ లో భాగంగా మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ కు మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లకు 111 పరుగులకు ఆలౌటైంది. తర్వాత ఛేదనకు దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ 15.1 ఓవర్లకు 95 పరుగులకు వికెట్లన్నీ కోల్పోయింది. పంజాబ్ చేతిలో 16 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

## టైటిల్ పోరుకు పంకజ్

ఐబీఎస్ఎఫ్ ప్రపంచ బిలియరడ్స్ ఛాంపియన్ షిప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ పంకజ్ అడ్వాణీ టైటిల్ పోరుకు దూసుకెళ్లాడు. సెమీఫైనల్లో



అతడు 1070-300తో సహచరుడు ధ్రువ్ సిత్వాలాను చిత్తు చేశాడు. ఆరంభంలోనే రెండు బ్రేక్ లు సాధించి 400 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచిన పంకజ్.. తర్వాత అదే జోరు కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. 2016 నుంచి పంకజ్ ఈ టోర్నీలో ఓడిపోలేదు. మరో సెమీస్ లో డేవిడ్ కాసియర్ తో భారత ఆటగాడు సౌరభ్ కొఠారి తలపడనున్నాడు.

## చరిత్ర సృష్టించిన చాహల్..



టీమిండియా వెటరన్, పంజాబ్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు తన ఫామ్ ను అందుకున్నాడు. ఈ మెగా ఈవెంట్ లో భాగంగా ముల్లాన్ పూర్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో చాహల్ అద్భుతం చేశాడు. తన స్పిన్ మాయాజాలంతో పంజాబ్ కింగ్స్కు చారిత్రత్మక విజయాన్ని చాహల్ అందించాడు. ఓటమి తప్పదనుకున్న చోట చాహల్ తన బౌలింగ్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. అతడు 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఫలితంగా 112 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకుని పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. ఐపీఎల్లో అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసిన జట్టుగా నిలిచింది. ఈ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన చాహల్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్ లో అత్యధిక సార్లు 4 వికెట్ల హాల్ సాధించిన బౌలర్ గా సునీల్ నరైన్ రికార్డును చాహల్ సమం చేశాడు. ఇది చాహల్ కు ఎనిమిదివ 4 వికెట్ల హాల్. నరైన్ కూడా సరిగ్గా 8 సార్లు 4 వికెట్లు సాధించాడు. అయితే ఈ ఫీట్ సాధించిన తొలి ఇండియన్ బౌలర్ మాత్రం చాహలే కావడం గమనార్హం. అదే విధంగా ఐపీఎల్ లో కేకేఆర్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా యుజీ నిలిచాడు. చాహల్ ఇప్పటివరకు కేకేఆర్ పై 23 మ్యాచ్ ల్లో 7.96 ఎకానమీ రేటుతో 33 వికెట్లు పడగొట్టాడు. ఇంతకుముందు ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్(32) పేరిట ఉండేది. తాజా మ్యాచ్ తో భువీ ఆల్ టైమ్ రికార్డును యుజీ బ్రేక్ చేశాడు. కాగా ఐపీఎల్ లో లీడింగ్ వికెట్ టేకర్ చాహల్ (211) లీడింగ్ వికెట్ టేకర్ కొనసాగుతున్నాడు.



## సౌరభ్ కు కాంస్యం

ప్రపంచకప్ షూటింగ్ ఛాంపియన్ షిప్ స్టేజ్-2 టోర్నమెంట్లో భారత్ ఖాతాలో తొలి పతకం చేరింది. మంగళవారం పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సౌరభ్ చౌదరి కాంస్యంతో మెరిశాడు. ఫైనల్లో అతడు 219.1 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో కయ్ హు (చైనా, 246.4) స్వర్ణం నెగ్గగా.. అల్మీడా (బ్రెజిల్, 241.0) రజతాన్ని సొంతం చేసుకున్నాడు. మరో భారత షూటర్ వరుణ్ తోమర్ (198.1) నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు.



# కూలీలో పూజా స్పెషల్ సాంగా...?

కోలీవుడ్ టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ సూపర్ స్టార్ రజినీకాంత్ అలాగే పాన్ ఇండియా లెవెల్లో మరింతమంది స్టార్ హీరోస్ కలయికలో చేస్తున్న అవైటెడ్ సాలిడ్ ప్రాజెక్ట్ కూలీ కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రంలో స్టార్ నటి పూజా హెగ్డే కూడా ఉన్న సంగతి తెలిసిందే. మరి పూజా హెగ్డే అసలు ఈ సినిమాలో ఎలా కనిపిస్తుంది అనేది ఇపుడు రివీల్ అయ్యింది.

ఆమె రీసెంట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను కూలీ సినిమాలో కేవలం ఓ స్పెషల్ సాంగ్ లో కనిపిస్తాను అన్నట్టుగా తెలిపింది. అయితే రజినీ నుంచి రీసెంట్ గా వచ్చిన జైలర్ లో తమన్నాపై కావాలయ్యా సాంగ్ కి ఇది కొంచెం డిఫరెంట్ గా ఉండబోతుంది అంటూ పూజా తెలిపింది. మరి అనిరుద్ ఈసారి ఎలాంటి బీట్స్ ని తలైవర్ కోసం అందించాడో వేచి చూడాలి. ఇక ఈ అవైటెడ్ చిత్రం ఈ ఏడాది ఆగస్ట్ 14న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి రాబోతుంది.

## 'ఓజి' ఫస్ట్ సింగిల్పై సాలిడ్ అప్డేట్!

తెలుగు స్టేట్ ఉప ముఖ్యమంత్రి అలాగే టాలీవుడ్ కి పవర్ స్టార్ కూడా అయినటువంటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రస్తుతం చేస్తున్న చిత్రాల్లో దర్శకుడు సుజీత్ తో చేస్తున్న ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ చిత్రం ఓజి కూడా ఒకటి. పవన్



ఓజాస్ గంభీరగా కనిపించనున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఎప్పుడు నుంచో మంచి ఎగ్జైటింగ్ గా ఉన్నారు. అయితే గత కొన్నాళ్ల కితమే ఈ సినిమా తాలూకా ఫస్ట్ సాంగ్ ని రిలీజ్ చేయాల్సి ఉంది కానీ పలు కారణాల రీత్యా అది వాయిదా పడింది. మరి అసలు ఈ సాంగ్ ని ఎప్పుడు విడుదల చేస్తారు అనే దానిపై సంగీత దర్శకుడు థమన్ ఎస్ సాలిడ్ అప్డేట్ ని అందించాడు. తమ బ్యాలన్స్ ఉన్న షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందో ఆరోజు గిఫ్ట్ గా అయితే ఓజి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ స్టార్మ్'ని విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. అలాగే ఈ సాంగ్ నే తమిళ హీరో శింబు ఆలపించడం జరిగింది. మరి ఆ రోజు కోసం ఇపుడు పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## హరిహర వీరమల్లు.. ఇంకా ఎన్ని రోజులు..?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'హరిహర వీరమల్లు' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తుండటంతో ఈ మూవీ ఎలా ఉండబోతుందా అనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఇక ఈ సినిమాలో పవన్ పాత్ర అల్టిమేట్గా ఉండనుందని ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, వీడియో గ్లింప్స్ చూస్తే



అర్థమవుతుంది. అయితే, ఈ సినిమా ఇప్పటికే పలుమార్లు రిలీజ్ డేట్ వాయిదా వేసుకుని, ఈ వేసవి కానుకగా మే 9న గ్రాండ్ రిలీజ్ కానుందని మేకర్స్ వెల్లడించారు. కానీ, ఇప్పుడు ఈ డేట్లో కూడా హరిహర వీరమల్లు రిలీజ్ కావడం డౌటే అని తెలుస్తోంది. ఇంకా సినిమా పనులు పెండింగ్ ఉన్నాయని.. అందుకే ఈ సినిమాను మే 9న రిలీజ్ చేయడం లేదని చిత్ర వర్గాల ఇన్సైడ్ టాక్. ఈ లెక్కన ఈ చిత్రం ఇంకెప్పుడు రిలీజ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో వింటేజ్ పవన్ కళ్యాణ్ని చూసేందుకు అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు.

## ఖుష్బూ ఖుబ్‌సురత్.. ట్రోలర్స్‌కు కౌంటర్



సోషల్ మీడియాలో తరచూ తన ఫొటోలు పంచుకుంటుంటారు నటి ఖుష్బూ. తాజాగా ఆమె తన న్యూలుక్ ఫొటోలను షేర్ చేశారు. అందులో ఆమె చాలా సన్నగా కనిపించడంతో కొందరు నెటిజన్ లు ట్రోలింగ్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు.

తన తాజా ఫొటోలను షేర్ చేసిన ఖుష్బూ.. ''బ్యాక్ టూ ద ఫ్యూచర్''అనే క్యాప్షన్ పెట్టారు. కొందరు ఆమె సన్నబడిన తీరును ప్రశంసిస్తుంటే మరికొందరు మాత్రం 'సన్నగా మారడానికి ఇంజెక్షన్స్ చేయించుకున్నారు. వాటి మేజిక్ వల్లే ఇలా మారిపోయారు. వాటి గురించి ఫాలోవర్స్కు కూడా చెప్పండి' అని కామెంట్ పెట్టారు. దీనికి ఆమె స్పందిస్తూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ''మీరు ఎలాంటి మనుషులు? మీరెప్పుడు మీ ముఖాలను సోషల్ మీడియాలో చూపించరు. ఎందుకంటే మీరు అంత అసహ్యంగా ఉంటారు. మీ తల్లిదండ్రులను చూస్తుంటే జాలి వేస్తోంది'' అని రీట్వీట్ చేశారు. ఇక ప్రస్తుతం ఖుష్బూ సీరియల్స్, సినిమాల్లో నటిస్తున్నారు. ఇటీవలే 'నేసిప్పాయ' అనే తమిళ సినిమాలో కనిపించారు.

## నెక్లెస్‌తో వార్తల్లో నిలిచిన ఖుషి కపూర్



బాలీవుడ్ యువ నటి ఖుషి కపూర్ మరోసారి వార్తల్లో నిలిచారు. తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు అంతటా వైరల్ గా మారాయి. ఇందులో ఆమె ఒక సాధారణ నెక్లెస్ ధరించి ట్రెండీ లుక్ లో కనిపించారు. ఆ నెక్లెస్ లోని లాకెట్ పై వి లవ్స్ (హార్ట్ సింబల్) కె అని రాసి ఉంది. హార్ట్ సింబల్ ను జత చేస్తూ ఈ ఫొటోలను ఇన్ స్టాలో షేర్ చేశారు. వీటిని చూసిన పలువురు నెటిజన్లు వి అంటే వేదాంగ్ అని కె అంటే ఖుషి కపూర్ అని భావిస్తున్నారు. వీటితో తమ బంధాన్ని ఆమె కన్ఫార్మ్ చేశారని పలువురు అనుకుంటున్నారు.

అలనాటి నటి శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషి. 2023లో విడుదలైన 'ది ఆర్చీస్' తో ఆమె నటిగా తెరంగేట్రం చేశారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో సహ నటుడు వేదాంగ్ రైనాతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆనాటి నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారంటూ వార్తలు వచ్చాయి. వీరిద్దరూ కలిసి పలు పార్టీలకు హాజరయ్యారు. ఇటీవల వేదాంగ్ నటించిన 'జిగ్రా' విడుదలైనప్పుడు ఆయన్ని ప్రోత్సహిస్తూ ఖుషి పోస్ట్ పెట్టారు. ప్రమోషన్స్ లో ఆయనకు ఖుషి గురించి పరోక్షంగా ప్రశ్నలు ఎదురుకాగా ఆయన సిగ్గుపడ్డారు. ఆమె తనకు బెస్ట్ ఫ్రెండ్ అని బదులిచ్చారు.

## టాలీవుడ్‌లో సరికొత్త టెక్నాలజీ.. దిల్ రాజు ప్రకటన

తెలుగు బడా నిర్మాత దిల్ రాజు మరో కొత్త అడుగు వేశారు. మారుతున్న టెక్నాలజీ, ట్రెండ్ కి తగ్గట్లు కొత్తగా సొంత ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) కంపెనీ గురించి ప్రకటన చేశారు. ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. తెలుగు సినిమాల్లో ఏఐ టెక్నాలజీకి సంబంధించిన పనులు చేసే క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి కొత్తగా ఏఐ స్టూడియోను ప్రారంభించబోతున్నట్లు దిల్ రాజు ఓ వీడియో ద్వారా తెలియజేశారు. సినిమా



ప్రస్థానం మొదలైన 1913 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పులు వచ్చాయనేది ఇందులో చూపించారు. పూర్తి వివరాలు మే 4న వెల్లడిస్తామని పేర్కొన్నారు. దిల్ రాజు ప్రకటన బట్టి చూస్తే తాను నిర్మించే సినిమాలతో పాటు టాలీవుడ్ లోని ఇతర చిత్రాల్లో గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ సహా పలు విభాగాల్లో ఏఐ సాంకేతికతని ఉపయోగించబోతున్నారు. దీని ద్వారా ఎలాంటి మార్పులు జరగబోతున్నాయనేది మరికొన్నేళ్లలో తెలుస్తుంది.



## ఫన్ రైడ్‌గా 'సారంగపాణి జాతకం' ట్రైలర్

టాలీవుడ్ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ డైరెక్షన్ లో ప్రియదర్శి, రూప కొడువాయుర్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కిన లేటెస్ట్ చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇప్పటికే షూటింగ్ ముగించుకున్న ఈ సినిమా రిలీజ్కు రెడీ అయ్యింది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా తాజాగా ఈ మూవీ ట్రైలర్ను మేకర్స్ లాంచ్ చేశారు.

ఈ ట్రైలర్ ఆద్యంతం ఎంటర్ టైనింగ్ గా కట్ చేశారు. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, హర్ష చేసే కామెడీతో ఈ ట్రైలర్ పూర్తి ఫన్ రైడ్ గా సాగింది. జాతకాన్ని నమ్మే హీరోకి ఎలాంటి కష్టాలు ఎదురయ్యాయి.. అతడి ప్రేమకు ఎలాంటి సమస్య ఎదురైంది.. వాటన్నింటిని హీరో ఎలా ఎదుర్కొన్నాడు అనే కాన్సెప్ట్ తో ఈ సినిమాను రూపొందించారు. ఇక ఈ సినిమాలో వెన్నెల కిషోర్, హర్షలతో కలిసి ప్రియదర్శి చేసే కామెడీ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తడం ఖాయమని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.

ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందించగా భారీ క్యాస్టింగ్ ఇందులో నటిస్తుంది. శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ బ్యానర్ పై ప్రొడ్యూస్ చేస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.